


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 31 | శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 31 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 FRIDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే జాతికి అంకితం చేశారు



**అమరావతి,** వెలిగొండ ప్రాజక్టు పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, ఆ ప్రాజక్టు పూర్తి కావాలంటే దాదాపు రూ.4 వేల కోట్ల నిధులతో పాటు 2 ఏళ్ల సమయం పడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి త్రాగు నీరు అందజేసే వెలిగొండ ప్రాజక్టు ప్రధాన పనులు ఏవీ పూర్తి చేయకుండా రైతులను గృహనిర్బంద చేసి పటిష్టమైన బందోబస్తు మధ్య ఆ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. శ్రీశైలం వద్ద నున్న హెడ్ రెగ్యులేటరీ, రిటైనింగ్ వాల్ పనులు, మొదటి, రెండవ సొరంగం పనులను, ఫీడర్ కెనాల్ పనులను మరియు నిర్వాశితుల కాలనీల నిర్మాణ పనులను ఏ మాత్రం పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. సొరంగం-1 లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మేర రోడ్డును మరియు సొరంగం-2 లో 2.00 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగించాల్సి ఉందని, అందుకు దాదాపు తొమ్మిది మాసాలు పడుతుందన్నారు. సొరంగం -2 లో ఇంకా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ చేయాల్సిన పనులు ఉన్నాయని అందుకు దాదాపు ఎనిమిది మాసాలు పడుతుందన్నారు. అదే విధంగా సొరంగం-2 లో 6.8 కి.మి.మేర లైనింగ్ పనులు ఉన్నాయని, భారీ టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా ఉందని, దాన్ని తొలగించేందుకు చాలా సమయం పడుతుందన్నారు. 21.8 కి.మి. మేర ఫీడర్ కెనాల్ పనులను కూడా నిర్వహించాల్సి ఉందన్నారు. ఇన్ని పనులు పెండింగ్ లో ఉంటే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రతి పక్షపార్టీ నాయకులు మాట్లాడం వింతగా ఉందన్నారు. 1996 సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుకు భూమి పూజచేసి, 2014 లో రూ.1,373 కోట్లను కేటాయింది అందులో 96 శాతం నిధులు అంటే రూ.1,319 కోట్లను వెచ్చించి 30 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో బడ్జెట్ రూ.3,518 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించినప్పటికీ అందులో కేవలం 18 శాతం నిధులు అంటే రూ.647 కోట్లను మాత్రమే వెచ్చిచడం జరిగిందన్నారు.

## కొలువు దీరిన కొత్త సర్కార్



### నాలుగో మహిళా సీఎంగా చరిత్ర

న్యూఢిల్లీ : ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మధ్యాహ్నం సరిగ్గా 12:35 నిమిషాలకు రామ్‌లీలా మైదాన్‌లో లెప్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. మరో ఆరుమంది- పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, ఆతిష్ సూద్, మన్జీంద దర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్.. మంత్రులుగా ప్రమాణం చేశారు .రేఖా గుప్తా తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యా రు. మొన్నటి ఎన్నికల్లో షాలిమార్ బాగ్ ని యోజకవర్గం నుంచి విజయఢంకా మోగించారు. తన ప్రత్యర్థి, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన బందన కుమారిని 29 వేలకు పైగా ఓట్ల తేడాతో మట్టికరి పించారు. తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికైన ప్పటికీ- ముఖ్యమంత్రి పీఠం ఆమెకే దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతీయ జనతా పార్టీ రాజకీయ వ్యూహానికి అద్దం పట్టింది.ఢిల్లీని పరిపాలించే నాలుగో మహిళా ముఖ్య మంత్రిగా రేఖా గుప్తా చరిత్ర సృష్టించారు. గతంలో బీజేపీ నుంచి సుష్మ స్వరాజ్, కాంగ్రెస్ తరఫున షీలా దీక్షిత్ హస్తినాపురిని ఏలారు. ఆ తరువాత ఇటీవలే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఆతిషి కొంతకాలం పాటు ముఖ్య మంత్రిగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ ముగ్గురి తరువాత తాజాగా మహిళకే పట్టం లభించింది.బనియా (వైశ్య) సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకురాలు కావడం, ఉన్నత విద్యావంతురాలు కావడం రేఖా గుప్తాకు కలిసొచ్చింది. ప్రతిష్ఠాత్మక ఢిల్లీ యూనివర్శిటీలో చదువుకున్నారామె.చౌదరిచరణ్‌సింగ్ యూనివర్శిటీ నుంచి న్యాయ విద్యలో పట్టా అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్రమంత్రులు,బీజేపీ-ఎన్డీఏ పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులుహాజరయ్యారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,ఉపముఖ్యమంత్రిపవన్‌కల్యాణ్..ఇందులో పాల్గొన్నారు. రేఖా గుప్తా, ఆమె మంత్రివర్గ సహచరులకుఅభినందనలు తెలియజేశారు.

## ఏపీ ఫైబర్ నెట్ ఉన్నతాధికారులపై చైర్మన్ వేటు



అమరావతి: కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా ఫైబర్ నెట్ కు పైసా ఆదాయం రాలేదని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థలో ఉన్నతాధికారులు సహకరించడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యం లోనే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఉన్నతాధికారులను తొలగిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఫైబర్ నెట్ బిజినెస్ హెడ్ గంధంచెట్టు సురేష్, ప్రొక్యూర్మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ భరద్వాజలకు ఉధ్వాసన పలికినట్లు తెలిపారు.గత ప్రభుత్వ పెద్దలతో చేతులు కలిపి తొలగించిన ఉద్యోగులకూ జీతాలు చెల్లించారని జీవీ రెడ్డి మండిపడ్డారు. ఫైబర్ నెట్ లో సంస్కరణలు ప్రతిపాదిస్తూ 400 మంది ఉద్యోగులను తొలగించాలని ఆదేశించినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఆదేశాలపై ఎండీ, ఈడీ సంతకాలు చేయలేదన్నారు. ఇటీవల జీఎస్టీ అధికారులు ఫైబర్ నెట్ కు రూ.377 కోట్లు జరిమానా విధించిన విషయాన్ని తన దృష్టికి తీసుకురాలేదని చెప్పారు.ఈ తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఒక్క కొత్త కనెక్షన్ కూడా ఇవ్వలేదని, సంస్థకు రూపాయి ఆదాయం రాలేదని తెలిపారు. ఎండీ దినేశ్ కుమార్ ఒక్క ఆపరేటర్ ను కూడా కలవడం లేదని, కనీసం సిబ్బందికి టార్గెట్లు కూడా పెట్టడంలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శలపాలు చేయడానికి గత ప్రభుత్వ పెద్దలతో కలిసి దినేశ్ కుమార్ కుట్ర పన్నినట్లు జీవీ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. తొలగించిన ఉద్యోగులకు చెల్లించిన జీతాల సొమ్మును దినేశ్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారుల నుంచి వసూలు చేయాలంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు: జగన్‌కు చంద్రబాబు కౌంటర్



న్యూఢిల్లీ : వైసీపీ అధినేత జగన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటనకు వెళ్లడంపై సీఎం మండిపడ్డారు. ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి ఇష్టానుసారం చేస్తానంటే కుదరదని చెప్పారు. అక్రమాలు చేస్తా... పోలీసుల రక్షణ ఇవ్వాలంటే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యయుతంగా ప్రవర్తించాలని అన్నారు. రౌడీయిజం చేయడం సరికాదని అన్నారు. ఈ ఏడాది ఎప్పుడూ లేనంతగా మిర్చి రేట్లు పడిపోయాయని చంద్రబాబు చెప్పారు. విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రేట్లు తగ్గాయని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో సమీక్షించు కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాగు ఖర్చులను రియలిస్టిక్ గా వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. దీనిపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించామని తెలిపారు. ధరల స్థిరీకరణకు ఏం చేయాలో ఆలోచిస్తామని చెప్పారు. కేంద్ర వాణిజ్య శాఖతో మరిన్ని సంప్రదింపులు జరుగుతాయని తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో పోలవరం ప్రాజెక్టు గురించి చర్చించామని చంద్రబాబు వెల్లడించారు. 2027లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వ చేతకానితనం వల్ల కేంద్ర నిధులను వాడుకోలేకపోయామని విమర్శించారు. అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

## పాలవలస రాజశేఖరం కుటుంబాన్ని పరామర్శించిన జగన్



అమరావతి: వైసీపీ అధినేత జగన్ ఈరోజు పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండకు వెళ్లారు. పాలవలస రాజశేఖరం కుటుంబాన్ని పరామర్శించారు. నియోజకవర్గంలో సీనియర్ నేత అయిన రాజశేఖరం 81 ఏళ్ల వయసులో ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. రాజశేఖరం మృతి వార్త తెలిసిన వెంటనే ఆయన మరణం పట్ల జగన్ సంతాపాన్ని ప్రకటించారు. ఫోన్ ద్వారా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఇప్పుడు నేరుగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజశేఖరం ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ రాజశేఖరం కుమారుడే. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి రాజశేఖరం కుమార్తె.

## వల్లభనేని వంశీకి షాకిచ్చిన హైకోర్టు



అమరావతి: గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో ఊహించని షాక్ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను న్యాయస్థానం కొట్టివేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కావాలని వంశీ పిటిషన్ వేశారు. ఆయన పిటిషన్ ను విచారించిన హైకోర్టు దానిని కొట్టివేసింది. కాగా, దళిత యువకుడు సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా కారాగారంలో ఉన్నారు.

## నాడు సభలో నుంచి గెంటేసిన నేతే నేడు స్పీకర్



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా ఓ సభ్యుడిని మార్షల్స్ బలవంతంగా మోసుకుంటూ బయటకు తీసుకెళ్లారు. 2015లో జరిగింది ఘటన. ఆప్ ఎమ్మెల్యే అల్కాలంబాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తాను సభలో నుంచి బయటకు పంపించారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు అదే ఎమ్మెల్యే సగర్వంగా సభాపతి స్థానంలో కూర్చోబోతున్నారు. విజేందర్ గుప్తాను అసెంబ్లీ స్పీకర్ పదవికి బీజేపీ నామినేట్ చేసింది. స్పీకర్ గా ఆయన ఎంపిక లాంఛనమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో పాత సంఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఢిల్లీలోని రోహిణి నియోజకవర్గం నుంచి విజేందర్ గుప్తా మూడోసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. గతంలో అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన గుప్తాను ఆప్ సర్కారు పలుమార్లు అవమానకర రీతిలో సభ నుంచి బయటకు పంపించింది. ఎన్నో అవమానాలకు గురైన గుప్తా ఇప్పుడు అసెంబ్లీని నడిపే బాధ్యతను చేపట్టడం విశేషం. కాగా, డిప్యూటీ స్పీకర్ పదవికి మోహన్ సింగ్ బిష్ట్ పేరును బీజేపీ ప్రకటించింది.

## పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం



**అమరావతి,** ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్ లో పూర్వ విద్యార్థిసంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ముందుకొచ్చే దాతలకు ఆయా పాఠశాలల సమగ్ర సమాచారం, మౌలిక వసతుల అవసరాలను తెలియపరిచి, నేరుగా పాఠశాలలు, కళాశాలలకే దాతల విరాళాలు అందే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఉగాది నాటికి పి4 కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుంది



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 20 : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఎస్పీలను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, పి 4 సర్వే, ఎం.ఎస్.ఎం.ఇ సర్వే, వాట్సాప్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఎస్.పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 1వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మార్చి 18 తేదీ ఉగాది నాటికి పి4 కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకో బోతుం దన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకా లను ఐవిఆర్ఎస్ ద్వారా మరియు క్యూఆర్ కోడ్ ల ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ లో అమలు జరుగుతున్న కార్యక్రమాలు దీపం గ్యాస్ పథకం మరియు ప్రభుత్వ హాస్పిటల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలను ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలను ప్రజలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు సూచించారు. రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వేను మార్చి 25 నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి పి ఎర్రయ్య జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# పోలవరం వేగవంతం చేయాలని వినతి

కాకినాడ ఫిబ్రవరి 20 : గోదావరి వరదల సీజన్ పూర్తయిన వెంటనే పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దలు కేంద్ర జలశక్తి మంత్రి సీ ఆర్ పాటిల్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జల శక్తి మంత్రిని కలిశారు. పోలవరంతో పాటు రాష్ట్రంలో పెండింగులో ఉన్న అనేక ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చర్చించారు. గోదావరి వరదల అనంతరం జాప్యం లేకుండా పోలవరం ప్రాజెక్టు పనులను పున ప్రారంభించేలా నిధులు విడుదల చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పోలవరం ప్రాజెక్టుతో ఎలా ముడిపడి ఉందో తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. నీటి సరఫరా ప్రాజెక్టుల పురోగతిని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అపారమైన జలవనరులు ఆంధ్ర రాష్ట్రానికి ఉన్నందున, వాటిని సద్వినియోగించుకునే మార్గాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరారు

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు జరుగుతుంది



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 20 : నాడు ఎన్నికల ముందు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని నమ్మించి చంద్రబాబు, లోకేష్ లు రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైసీపీ సోషల్ మీడియా మిత్రులను మరియం మాజీ ఎంపీలు, ఎమ్మెల్యే ల పై అక్రమ కేసులు పెట్టి రాజకీ యాలు చేస్తున్నారని బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య అన్నారు. గురువారం స్తానిక వై.సి.పి కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ గుంటురు జిల్లా లోని తుళ్ళూరు మండలం, ఉద్దం డ్రాయుని పాలెంలో గల ఆయన నివాసంలో మాజీ ఎంపి నందిగం సురేష్ ను మర్యాదపుర్వకంగా కలవటం జరిగిందని తెలిపారు, ఈ కూటమి ప్రభుత్వం మాజీ ఎంపీలు, ఎమ్మెల్యే లపై అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందాన్ని పొందు తున్నారని ఆరోపించారు. మాజీ ఎంపీ నందిగాం సురేష్ పై అక్రమ కేసులు బనాయి0చి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీ పథకాలను అమలు చేయకుండా తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులన్నీ ప్రజలు గమనిస్తున్నారని చల్లా రామయ్య తెలియజేశారు. ఈ కార్యక్రములో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె అంజనీ ప్రసాద్ రెడ్డి,అక్కల కృష్ణారెడ్డి, అంగలకుదురు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో అమర్చిన సీసీ కెమెరాలు కచ్చితంగా..

# పనిచేసే విధంగా ప్రతిరోజు తప్పనిసరిగా గమనించాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 20 : డ్రోన్ల వాడకం మరింతగా పెంచాలని, మహిళా సంరక్షణ మీద ఎక్కువ దృష్టి సారించాలని, రోడ్డు ప్రమాదాలను తగ్గించే విధంగా ముందడుగు వేయాలని రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారు తెలిపారు. గురువారం రోజున జరిపిన వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల ఎస్పీ ఆపై స్థాయి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి పాల్గొని అనేక విషయాల మీద చర్చ జరిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లాలోని అధికారులకు పలు అంశాల మీద దిశ నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ రోజున డిజిపి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందని, శాంతి భద్రతలు అమలుపరచడంలో నూతన ఆవిష్కరణ గురించి త్వరలో జరగనున్న శివరాత్రి ఉత్సవం గురించి మహిళలకి ఏ విధంగా భద్రత పెంచాలి అనే విషయాల గురించి, రోడ్డు యాక్సిడెంట్లను ఏ విధంగా తగ్గించాలి అనే విషయం గురించి పెండింగ్ కేసులను పరిష్కరించే విషయాల గురించి, డ్రోన్ల వాడకం గురించి చర్చించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేటట్లు చూసి తద్వారా కక్షిదారులకు న్యాయం చేయాలని, రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఐ.ఎస్.ఐ మార్క్ ఉన్న హెల్మెట్ లోనే ధరించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, కొత్త చట్టాల మీద సిబ్బందికి అవగాహన కల్పించాలని, డ్రోన్లను విరివిగా వాడుతూ పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ ప్రాంతాల్లో వాటి సేవలు ఉపయోగించుకోవాలని, పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతన పూర్తి చేయాలనీ, మహిళలు ఎక్కువగా నివాసం ఉండే ప్రాంతాల్లోనూ మరియు గర్ల్ హాస్టల్ ప్రాంతాల్లోనూ ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేపించి దాన్ని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయాలని, పెండింగ్ లో ఉన్న ఎన్.డి.పి.ఎస్ కేసుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, ఎక్కువకాలం పెండింగ్ ఉన్న కేసులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, సి.సి.టి.ఎన్ లో ఎప్పటికప్పుడు డేటాను అప్లోడ్ చేస్తూ ఉండాలని పోలీస్ స్టేషన్లో అమర్చిన సీసీ కెమెరాలు కచ్చితంగా పనిచేసే విధంగా ప్రతిరోజు చూసుకోవాలని రానున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పటిష్టమైన




బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బందిలో హోంగార్డు నుండి అధికారి స్థాయి వరకు ఎవరైనా ఆసక్తి కనపరిస్తే అధునాతన ఆవిష్కరణలకు సంబంధించి పోలీస్ శాఖలో వాటి ఉపయోగాల గురించి వారికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# మొక్కులు చెల్లించుకుంటున్న తెలుగుదేశం పార్టీ నేతలు




రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 20 : కొణికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు గుది సీతారామయ్య ఆధ్వర్యంలోమొక్కులు తీరుకున్నారు. గత2024 సంవత్సరం తెలుగుదేశం పార్టీ జాతియా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు గురైన సమయంలో నిరపరడిగా కడిగిన ముత్యంలా బాబు విడుదల కావాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, పర్చూరు ఎమ్మెల్యే గా ఏలూరి సాంబశివరావు ముడో సారి అఖండ విజయం సాధించాలని శ్రీశైలం పాదయాత్రగా వెళ్లి మొక్కులు చెల్లిస్తామని మొక్కుకున్న నేపథ్యంలో ఆ మొక్కులు చెల్లించేందుకు శివ మాలధారణ ధరించి కొనికి గ్రామ నుండి శ్రీశైలం వరకు 185 కిమి పాదయాత్ర చేపట్టారు ఈ పాదయాత్రను ఇంకొల్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు.

# కాషాయాల తయారీ యూనిట్‌లు మంజూరు చేయాలి

రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 20: తాగునీటి చెరువులన్నిటిని యుద్ధ ప్రాతిపదికన నింపాలని, సాగునీటికి వారాబంది విధానం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వివిధశాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత 11 శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం డ్యాంలో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టడంతో బాపట్ల జిల్లాకు నీటి విడుదల మార్చి 15వ తేదీ నాటికి నిలిచిపోతుందని కలెక్టర్ చెప్పారు. మరో విడతగా ఏప్రిల్ మాసంలో నీరు వస్తుందన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా క్రిందనున్న 78 చెరువులు, ఎన్ ఎస్ పి పరిధిలోని ఆర్డబ్ల్యూఎస్ చెరువులన్నిటిని నీటితో నింపాలన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటికి పూర్తిస్థాయిలో నీరు విడుదలయ్యే పరిస్థితి లేనందున ఈనెల 28వ తేదీ నుంచి వారాబంది విధానం అమలు చేయాలన్నారు. తక్షణమే రైతులందరికీ ఈ సమాచారాన్ని చేరవేయాలన్నారు. ముఖ్యంగా అద్దంకి నియోజక వర్గంలోని రైతులందరికీ అవగాహన కల్పించేలా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. పశ్చిమ డెల్టా కింద 132 టీఎంసీలు విడుదల లక్ష్యం కాగా ఇప్పటికే 158 టీఎంసీలు విడుదల అయ్యాయన్నారు. మరో 28 టీఎంసీల నీరు జిల్లా అవసరాలకు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉండే జలవనులను రైతులు వృథా చేయకుండా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని వివరించారు. జిల్లాలో 332 లస్కర్ పోస్టులు ఉండగా, ప్రస్తుతం 59 మంది పనిచేస్తున్నారని, తాజాగా ఎన్నెస్పి కింద 40లస్కర్లను ఏర్పాటు చేశామన్నారు. కె డబ్ల్యు డి కింద మరి కొంతమందిని నియమించామన్నారు. సాగునీటి కాల్వల మరమ్మతుకు తాజాగా ఎస్ డి ఎం ఎఫ్ కింద 119 పనులకు రూ.10.68 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. మరో 12 పనుల కొరకు రూ.3.29 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. తక్షణమే పనులు చేపట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. సాగునీటి కాల్వల మరమ్మతు పనులు వేసవి కాలం ముగిసేలోపు పూర్తయ్యేలా ప్రణాళికబద్ధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అదనపు ధరలతో అక్రమ విక్రయాలు చేస్తే అధికారులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. డికాయ్ ఆపరేషన్ చేపట్టాలన్నారు. 46,289 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులు జిల్లాకు వచ్చాయని, 12,531 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతుల కొరకు అందుబాటులో ఉంచామన్నారు. బయట మార్కెట్లో వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఫిర్యాదులపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. అప్పటికప్పుడు అన్ని మండల తహసిల్దార్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. 40 కేజీల యూరియా బస్తా ధర రూ.256.50 లను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ ధరకు మించి విక్రయాలు చేస్తే సదరు వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అన్ని మండలాలలో యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువుల కేటాయింపు, నిల్వలపై దస్త్రాలను పరిశీలన చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం రబీ సీజన్ లో 3,25,982 ఎకరాల పంట సాగుతుందని వివరించారు. 80,360 పంది రైతుల ఏపీఎఫ్ఆర్ నమోదు కాగా, మిగిలినవి తక్షణమే పూర్తి చేయాలన్నారు. మార్క్ ఫెడ్ కి కేటాయించిన ఎరువులు, పురుగుమందుల వివరాలు, నిల్వలపై నివేదిక ఇవ్వాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో 57,818 మంది రైతులు 71,204 ఎకరాలను సాగు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిని మరింత ప్రోత్సహించాలన్నారు. కాషాయాల తయారీ యూనిట్ లు మంజూరు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో అక్రమాలు జరిగితే సహించేది లేదని కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు చేయాలన్నారు. నిరుపేదలకు ఉపాధి చూపడమే ప్రధాన లక్ష్యం అన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 16వ స్థానం నుంచి నాల్గొవ స్థానానికి చేరుకోవడం పై అభినందించారు. సాగు కాల్వల మరమ్మత్తు పనులకు ఉపాధి హామీ పనులు అనుసంధానం చేయాలన్నారు. పల్లె పండుగ పనులు జాప్యం చేయరాదన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలలో లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. అమృత ధార పనులు వేగంగా చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జలజీవన్ మిషన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. 2.16 లక్షల గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న 22,220 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు 406 లక్ష్యం కాగా, 211 పూర్తి అయ్యాయన్నారు. మిగిలినవి త్వరలో పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మురికి కాల్వల వ్యవస్థ నిర్మాణం కోసం రూ.1,226 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిమన్నారు. జిల్లాకు కొత్తగా 22 విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. సూర్యఘర్ కింద సౌర వైద్యుత్ యూనిట్ లు ఏర్పాటు చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. నిర్లిప్తంగా పనిచేసే వారిని తొలగించాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులకు కనిపించడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు-బాపట్ల ప్రధాన మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గుత్తేదారులు సరిగా పని చేయకపోతే మార్చాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంలో మిన్న...అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ కేరేజ్... వేయి రోజులు పూర్తి..



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 20 : శుభకార్యాలు ఇతర పండుగల సందర్భాలలో భోజనాలు పెట్టడం భారమైన కార్యక్రమం.. అలాంటిది ఏకంగా వేయి రోజులు నిరంతరం అన్నదానం.. అదీ దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం శ్రమతోకూడుకున్న వ్యవహారం.. పేదలకు నిరంతరం అన్నదానం చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పర్చిన అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 1000 రోజులు పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఘన వేడుకలు నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ చెరుకురి సాయిరాం వర్మ రాజు కేక్ కట్ చేసి పేదలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నామాల ఫణీంద్ర ఫౌండేషన్ అధికార ప్రతినిధి ముళ్ల పాటి మహేష్ చౌదరి ప్రశాంత్ చౌదరి అడపా జగదీష్ నెల్లూరు జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు పల్లపోతు వెంగళరావు,కాకినాడ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ కాకినాడ నగర ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు ఆధ్వర్యంలో ఏర్పరచిన భోజనాలు, చీరలు దుప్పట్లు, ఐదు కేజీలు రైస్ బస్తాలు పేదలకు పంపిణీ చేశారు. మండపాక సుబ్బు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లోకేష్, టిడి. జనార్ధన్,వనమాడి కొండ బాబు, దాట్ల బుచ్చిబాబు, గుణ్ణం చంద్రమౌళి,ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ మనకు ఏమిచ్చింది అనేదానికన్నా పార్టీకి మనం ఏమి చేసాం అనే నినాదంతో కార్యకర్తలు అందరం కలిసి వెయ్యి రోజులు భోజనాలు పెట్టడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి అండగా ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,వ్యాపార వేత్తలు,కుటుంబ సభ్యులకు ముఖ్యంగా ఫౌండేషన్ రాష్ట్ర సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదల అన్నార్తి తీర్చే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగాని శేషగిరి వర్మ,మండపాక వీర వెంకట సత్యనారాయణ,కాకినాడ జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రమణ,మహిళా నాయకురాలు అన్నపూర్ణ,ఫిరోజ్, మల్లాడి కనకరాజు ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి అలిపిరి కాలి బాటకు ఇనుపకంచె నిర్మించాలి



కాకినాడ రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 20 : తిరుమల తిరుపతి కొండమీదకు వెళ్లే అలిపిరి కాలిబాట మార్గానికి కంచె నిర్మాణం ఏర్పాటు చేయించాలని కాకినాడ భోగి గణపతి పీఠం ప్రభుత్వానికి టిటిడి బోర్డుకు లేఖ వ్రాసింది. వన్యమృగాల బెడద పేరిట కాలిబాట మార్గాన్ని నామ మాత్రం చేసి ఏడుకొండల మీద పాదయాత్రకు అవకాశం లేకుండా మూసివేయడం తగదన్నారు. కేరళ రాష్ట్రంలో ట్రావెన్ కోర్ బోర్డు ఆధ్వర్యాన అయిదు కొండల శబరిమల కొండ మీద అయ్యప్ప స్వాముల నడక మార్గానికి నిర్మించిన షెల్టర్లు రెండు వైపులా ఇనుప కంచె ఏర్పాటు చేసిన రీతిగా అలిపిరి మార్గంలో నిర్మాణాలు చేయా లన్నారు. కేంద్ర వన్య మృగ సంరక్షణ చట్టం ప్రకారం కేరళలో అనుసరించిన విధానాలను ఇక్కడ కూడా అమలు చేయాలన్నారు. వన్య మృగ సంరక్షణ చట్టం ప్రకారం అడవులలో వన్య మృగాలు జంతువులు సంచరించే మార్గాలకు అడ్డు గోడలు లేకుండా వుండాలన్న నియమం మేరకు కాలిబాట మార్గంలో ఫుట్ పాత్ వంతెనలు దిగువ మార్గాలు ఏర్పాటు చేసి శబరిమలలో అయిదు కొండల పొడవునా భక్తులకు సంరక్షణ చర్యలు అమలు జరుగుతున్నాయన్నారు. తిరుమల కొండ మీదకు ఆధునికంగా రోడ్ రైలు రోప్ మార్గ ప్రణాళికలకు ఎటువంటి ఆసక్తి చూపిస్తున్నారో అంతకంటే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి పురాతన సంప్రదాయ మైన అలిపిరి కాలిబాట మార్గాన్ని పూర్తి స్థాయి లో పునరుద్దరణ చేయించే ఏర్పాట్లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలిపిరి కాలిబాట పొడవునా స్లాబు నిర్మాణాలు వున్నందున రెండు వైపులా ఇనుప కంచె నిర్మాణం సి సి కెమేరాల ఏర్పాటు డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ నిరంతర గోవింద నామంతో సౌండ్ సిస్టం మైక్ నిర్వహణ కరెంటు బ్రేక్ లేకుండా పూర్తి స్థాయి లో ఫ్లడ్ లైట్ల వెలుతురు కొండ మీద ఆహార వ్యర్థాలను కొండ క్రిందకు నిత్యం తరలించే చర్యలు వహిస్తే పాదయాత్ర భక్తులకు అత్యంత భద్రత ఏర్పడుతుంద న్నారు. పగలు రాత్రి శ్రీవారి దర్శనానికి అలిపిరి కాలిబాట మార్గాన్ని బ్రేక్ లేకుండా నిర్వహించే పటిష్ట ఏర్పాటు చేయాలని కోరారు. సనాతనమైన దర్శన భాగ్యాన్ని ప్రజలకు దూరం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం టిటిడి బోర్డు 54వ ధర్మకర్తల మండలి తగిన చర్యలకు పూనుకోవాలని గణపతి పీఠం ఉపాసకులు తిరుమల పాదయాత్రికుడు దూసర్లపూడి రమణ రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిటిడి చైర్మన్ బి అర్ నాయుడులకు పంపించిన వినతిపత్రా ల్లో కోరారు.

# జి బి ఎస్ వ్యాధి కండరాల రుగ్మత: డా అడ్డాల



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 20 : జిబిఎస్ ( గిలియన్ - బార్ సిండ్రోమ్) వ్యాధి నాడీ వ్యవస్థను దెబ్బతీయడం వలన కలిగే వేగవంతమైన కండరాల రుగ్మత అని ప్రముఖ దంత వైద్యులుకాకినాడ ఐడిఎ కార్యదర్శి,డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణ య్యపేటలో కాకినాడ ఐడిఎ మరాయు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కండరాల బలహీనత తో పాటు వెనుక భాగంలో నొప్పి పాదాలు, చేతిలలో ప్రారంభమై శరీర మొత్తానికి వ్యాపించి కాళ్లు చేతులు స్పర్శ కోల్పోతాయని తెలిపారు.ఇది చాలా అరుదైన వ్యాధి అని అన్నారు. కలుషితమైన ఆహారం, నీటి వలన వ్యాధి వస్తుందని అన్నారు. దీని నివారణకు గాను కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అదేవిధంగా తాజా పండ్లు, కాయగూరలు తీసుకోవాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు ,పార్వతి, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రవిశంకర్ పట్నాయక్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6న చలో విజయవాడ

## ఏఐటీయుసి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు



సామర్లకోట (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 20 : సామర్లకోట మునిసిపల్ పారిశుధ్య విభాగం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించేం దుకు కమిషనర్ కృషి చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు కోరారు ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఆందోళన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమర్లకోట శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. తాటిపాక మధు మాట్లాడుతూ ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమేపర్మినెంట్ పర్మినెంట్ చేయాలని, వీటిని ప్రైవేటు వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పుదామని మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడంపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని, ఆ పిలుపులో భాగంగానే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంది జరగనున్న సందర్భంగా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటానికి కార్మికుల సనదిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17 నుండి మార్చి 3 వరకు దశలు వారి ఆందోళన నిర్వహిస్తామని, మార్చి 6న చలో విజయవాడకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ పారిశుద్ధ, ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీ కుఅప్పచెప్పద్దని, కాంట్రాక్టర్స్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 15 సంవత్సరాల స్కూల్ స్వీపర్ల వేతనాల పెంచలేదని, సత్వరమే వీరి వేతనాలు పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన, రిటైర్మెంట్ అయినవారిస్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ కార్మికుల వలె అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుకు పెంచాలని ,తదితర డిమాండ్ల సాధనకే ఫిబ్రవరి 24వ తేదీన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె కిషోర్, పెద్దిరెడ్ల సత్యనారాయణ, కె బోదాకొండ, బొచ్చ శ్రీను మల్లిపూడి లక్ష్మి వరలక్ష్మి అజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ విజయం కోరుతూ కూటమి నాయకుల విస్తృత ప్రచారం



పెద్దాపురం (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 20 : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం ఆకాంక్షిస్తూ కాకినాడ పార్లమెంట్ సభ్యులు తాంగెల్లా ఉదయ్ శ్రీనివాస్ ,పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ,కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు),తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి %డ%మాజీ మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు , ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జార్వార్లు బోళ్ల వెంకటరమణ చౌదరి, సాయి కృష్ణ ఆధ్వర్యం లో విస్తృత ప్రచారం చేపట్టారు. పెద్దాపురం పట్టణంలో గల కళాశాల, పాఠశాల ల్లో ప్రచారం నిర్వహించి కూటమి అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. విద్యావంతులకు కరపత్రాలు పంచుతూ.. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తూతిక రాజు,మహ్మద్ అలీఫ్ అలీ,కోరుపూరి రాజు,పాలమరాశెట్టి సత్తిబాబు,నూనె రామారావు,అనివిలా శాస్త్రి,గెడ్డం పెదకాపు,కుమారస్వామి, బడుగు శ్రీకాంత్,వంగళపూడి సతీష్, కటారి శ్రీను కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# విశాఖపట్నం ఆర్డీఓపై చర్యలు తీసుకోండి

## ఐ అండ్ పిఆర్ మంత్రికి ఏపిఎంఎఫ్ ఫిర్యాదు



విజయవాడ రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 20 : విశాఖపట్నంలో జరుగుతున్న అవినీతి, భూ అక్రమాలపై వార్తలు రాసిన 'లీడర్' పత్రిక యాజమాన్యానికి ఆర్డీఓ శ్రీలేఖ వారెంట్ నోటీసు జారీ చేయడంపై ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి పి. ఢిల్లీబాబు రెడ్డి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధికి ఫిర్యాదు చేశారు. విజయవాడలోని మంత్రి పార్ధసారథి క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏపిఎంఎఫ్ బృందం మంత్రిని కలిశారు. ఆర్డీఓ శ్రీలేఖ చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఉన్నాయని ఢిల్లీబాబు రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టకు కూడా మచ్చ తెచ్చేలా శ్రీలేఖ తన పరిధిలో లేని అధికారాలతో జర్నలిస్టులను బెదిరించడం అప్రజాస్వామికమని ఢిల్లీబాబు రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన మంత్రి పార్ధసారథి ఆర్డీఓ పై ప్రభుత్వపరమైన చర్యలకు సిఫారసు చేస్తానని తెలిపారు. ఏపిఎంఎఫ్ ఫిర్యాదు మేరకు విశాఖపట్నం ఆర్డీఓపై చర్యలు తీసుకోవలసిందిగా రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియాకు లేఖ రాస్తానని మంత్రి పార్ధసారథి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబురెడ్డి వెంట ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్,గోదావరి దినపత్రిక ఎడిటర్ బోళ్ల సతీష్ బాబు ఉన్నారు.

# కాకినాడ బీచ్‌ను సందర్శించిన కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 20 : కాకినాడ బీచ్ అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో భాగంగా.. సాగర తీరాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మార్చేందుకు గాను చేపడుతున్న పనులను గురువారం కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. బీచ్ పరిసరాల్లో జరుగుతున్న పరిశుభ్రత పనులను కమిషనర్ భావన పరిశీలించారు. బీచ్‌ను పర్యాటకుల కోసం ఎలా ఆహ్లాదంగా తీర్చిదిద్దాలి, పరిశుభ్రత ఇలా పలు విషయాలపై సూచనలు చేశారు. కాకినాడ బీచ్ రూరల్ పరిధిలో ఉన్నందున పంచాయతీ అధికారులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ఈ పర్యటనలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ ఎస్.ఈ కామేశ్వరరావు, ఎంఈ మత్యరాజు, డీఈలు, ఏఈలు, కౌడా అధికారులు, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# అయ్యో దేవుడా ఎంత పని చేశావయ్యా.. ఉదయాన్నే పొలానికి వెళ్లిన రైతన్న కుటుంబం..

హైదరాబాద్: భూమాతను నమ్ముకుని ఆరుగాలం సేద్యం చేసే ఓ రైతన్న కుటుంబం విద్యుదాఘాతనికి బలైంది.. కంటికి రెప్పలా కాపాడు కుంటున్న పంటను అడవి పందుల బెడద రక్షించేందుకు వెళ్లిన ఓ రైతన్న కుటుంబాన్ని మృత్యువు కబళించింది.. రైతు, ఆయన భార్య .. కొడుకు ముగ్గురూ కలిసి పంట చేను దగ్గరకు వెళ్లగా.. కరెంట్ షాక్ తగిలి ముగ్గురూ మరణించారు.. ఈ విషాదకర ఘటన తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. రెంజల్ మండలం శాటాపూర్ గ్రామంలోని పంటపొలాల్లో గురువారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది.రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన దంపతులు గంగారం (45), బాలామణి (40) లతో పాటు వారి కొడుకు కిషన్ (22)లు ఉదయాన్నే పంట పొలానికి వెళ్లారు. పంట చేలో అడవి పందుల బెడద ఎక్కువగా ఉండటంతో వాటి నుంచి పంటను రక్షించుకోడానికి కరెంట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలనుకున్నారు.. ఈ క్రమంలో పొలం దగ్గర బోరు మోటార్ కు ఉన్న కరెంట్ వైర్ తగలడంతో ముగ్గురూ మరణించారు.మొదట గంగారాంకు షాక్ తగలడంతో .. పక్కనే ఉన్న ఆయన భార్య బాలామణి భర్తను కాపాడ బోయి ఆమె కూడా విద్యుదాఘాతానికి గురయ్యింది. కొంచెం దూరంలో ఇది గమనిం చిన కొడుకు పరిగెత్తుకుంటూ వచ్చి తల్లిదండ్రులను కాపాడేందుకు ప్రయత్నిం చాడు. ఈ క్రమంలోనే అతను కూడా విద్యుదాఘాతానికి గురయ్యా డు..ముగ్గురూ కూడా కరెంట్ షాక్కు గురై.. అక్కడికక్కడే మృతిచెందాడు.. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ తెలిపారు. ఈ ఘటనతో సాటాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది.

# ఏపీలో రైతులకు గుడ్‌న్యూస్.. ఒక్కో అకౌంట్‌లో రూ.2వేలు, పూర్తి వివరాలివే



అమరావతి : రైతులకు బాసటగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధిని ఈనెల 24వతేదీన రైతుల ఖాతాల్లో జమచేయనున్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏడాదికి మూడు విడతలుగా ఒక్కో దఫా రూ.2వేలను జమ చేస్తోంది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 19 విడతలుగా నగదును ఇచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మూడో విడత నగదు జమను ఈనెల 24న చేయనుంది.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు తీపికబురు.. ఈ నెల 24న పీఎం కిసాన్ పథకం కింద రైతులకు నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 42.04 లక్షల మందిని అర్హులుగా గుర్తించారు.. వారందరి బ్యాంక్ అకౌంట్‌లలో రూ.840.95 కోట్లను కేంద్రం జమ చేయనుంది. ఒక్కో రైతు బ్యాంక్ అకౌంట్‌లో రూ.2వేల చొప్పున జమ చేస్తారు. పీఎం కిసాన్ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయంగా మూడు విడతల్లో ఏడాదికి రూ.6 వేల చొప్పున అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే రాష్ట్రంలో అత్యధికంగా అనంతపురం జిల్లాలో 2.85 లక్షల మందికి, అత్యల్పంగా విశాఖపట్నంలో 17 వేల మంది రైతులకు లబ్ధి కలగనుంది.. విశాఖపట్నం జిల్లాలోని నాలుగు గ్రామీణ మండలాల్లో 17 వేల మంది రైతుల ఖాతాలకు రూ.3.5 కోట్లు జమ కానున్నాయి. మిగిలిన జిల్లాల్లో కూడా రైతుల అకౌంట్‌లలో డబ్బులు జమ చేస్తారు.

ఆంధ్ర సాహిత్య పరిషత్ మ్యూజియానికి రూ.10 కోట్లు విడుదల

కాకినాడలో ఆంధ్ర సాహిత్య పరిషత్ మ్యూజియం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులిచ్చింది. ఇందులో రూ.8 కోట్లు కేంద్ర ప్రభుత్వ వాటా కాగా.. రూ.2 కోట్లు మ్యాచింగ్ గ్రాంటు కింద రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. మొదటి విడతగా రూ.4 కోట్లు విడుదల చేశారు.

ముస్లిపల్ ఎన్నికల్లోనూ ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే అనర్హులన్న నిబంధనను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 2024 డిసెంబరు 19 నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీకి అనర్హులన్న నిబంధనలు ఎత్తివేస్తూ చేసిన ముస్లిపల్, కార్పొరేషన్ చట్టసవరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించిన సంగతి తెలిసిందే. దీనిపై గవర్నర్ అనుమతితో గెజిట్ కూడా విడుదల చేశారు. చట్టసవరణ అమలు ఉత్తర్వులను పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ జారీచేసింది. పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే నిబంధనను తొలగిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు ఇచ్చింది.

# ఏపీలోని ఈ 7 జిల్లాల ప్రజలకు బంపరాఫర్.. ఉచితంగా మెడికల్ టెస్టులు, మందులు

అమరావతి : ఏపీ ప్రభుత్వం 'మీ డాక్టర్.. మీ ఇంటికి' విధానాన్ని తీసుకొస్తోంది. ఏడు జిల్లాల్లో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు.. గిరిజనులు, మత్స్యకార కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారు. ఈ ఏడు జిల్లాల్లో అంబులెన్సుల ద్వారా వైద్య బృందం ఇంటింటికి వెళ్లి పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం అవసరమైన మందుల్ని కూడా ఉచితంగా అందజేస్తారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో 'మీ డాక్టర్.. మీ ఇంటికి' విధానాన్ని తీసుకొస్తోంది. ఈ ఏడు జిల్లాల్లోని గిరిజనులు, మత్స్యకార కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు అందించేలా ప్లాన్ చేశారు. ఈ మేరకు వైద్య సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ, ఆర్ఈసీ (రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్) మధ్య ఒప్పందం చేసుకున్నారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పల్నాడు, తిరుపతి, నంద్యాల జిల్లాల్లోని గిరిజనులు.. కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మత్స్యకారుల కుటుంబాలకు చెందిన వారికి మొబైల్ మెడికల్ యూనిట్స్ (సంచార వైద్య కేంద్రాల) ద్వారా జిల్లాకో అంబులెన్సును అందుబాటులోకి తీసుకురానున్నారు.ఈ అంబులెన్సుల ద్వారా వైద్య బృందం ఇంటింటికి వెళ్లి రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తుంది.. ఆ తర్వాత అవసరమైన మందులు ఉచితంగా అందిస్తారు. దీర్ఘకాలిక, జీవనశైలి వ్యాధులను గుర్తించడం.. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ఈ పరీక్షలు తోడ్పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ ప్రభుత్వంతో ఒప్పందంలో భాగంగా.. ఆ ఎంవోయూపై ఆర్ఈసీ చీఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ సంజయ్‌కుమార్ రాయ్ సంతకాలు చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో మూడేళ్లపాటు వైద్య కార్యక్రమాల నిర్వహణకు అయ్యే రూ.8.40 కోట్ల వ్యయాన్ని ఆర్ఈసీ భరించనుంది. వచ్చే ఏప్రిల్‌లో ఈ పథకాన్ని గవర్నర్ ప్రారంభిస్తారని రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ ప్రతినిధులు తెలిపారు. అయితే వైద్య పరీక్షల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వారు చెబుతున్నారు. 'మీ డాక్టర్.. మీ ఇంటికి' కాన్సెప్ట్ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు.

వైద్యమిత్రల విధుల బహిష్కరణ : మరోవైపు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో మార్చి 10, 17, 24 తేదీల్లో విధులు బహిష్కరిస్తున్నట్లు ఏపీ వైద్యమిత్ర కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రకటించింది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద 17 ఏళ్లుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వ ఒప్పంద ఉద్యోగులుగా గుర్తించి, సమాన వేతనాలు ఇవ్వాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫీల్డ్ సిబ్బందికి అంతర్గత పదోన్నతులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజీ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీ ప్రభుత్వం టిడ్కో కాలనీల్లో నివసిస్తున్న పేదలకు తొమ్మిది పుర, నగరపాలక సంస్థల్లో 10 టిడ్కో ఉపాధి కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. వీటిల్లో గ్రౌండ్+3 అంతస్తుల్లో భవనాలు నిర్మించి రెండు దశల్లో 599 దుకాణాలను పేదలకు కేటాయించి వారి ఉపాధికి ప్రభుత్వం బాటలు వేయనుంది. ఉపాధి కేంద్రాల ఏర్పాటుకు తదుపరి చర్యలు తీసుకోవాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఎండీని ఆదేశిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# వైఎస్ జగన్‌పై కేసు నమోదు.. అధికారులు ఫిర్యాదు చేయడంతో, కారణం ఇదే!



అమరావతి : వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. గుంటూరులోని నల్లపాడు పోలీసుస్టేషన్‌లో కేసు ఫైల్ చేశారు.. ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదుతో.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ పోలీసులు చర్యలు తీసుకున్నారు. వైఎస్ జగన్ తోపాటు ఆ పార్టీ నేతలు కొడాలి నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, నందిగం సురేష్, పేర్ని నాని, పిన్నెల్లి తదితరులపై కేసులు నమోదు చేశారు.ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై కేసు నమోదైంది. గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో జగన్ సహా మరో 8మంది వైఎస్సార్‌సీపీ నేతలపై కేసు ఫైల్ చేశారు. గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అధికారులు ముందుగా హెచ్చరించినా సరే.. ఆ విషయాన్ని పట్టించుకోకుండా గుంటూరు మిర్చియార్డులో వైఎస్సార్‌సీపీ నేతలు కార్యక్రమం నిర్వహించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా గుంటూరు మిర్చియార్డులో పర్యటించిన జగన్‌తో పాటు మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు సహా తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.గుంటూరు జిల్లాలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది.. జగన్ ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే గుంటూరు మిర్చియార్డులో పర్యటించారు. వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల కోడ్‌తో పాటు, పోలీసు యాక్ట్ ప్రకారం విధించిన నిషేధాజ్ఞల్ని ఉల్లంఘించారు. ఈ పర్యటనపై కేసు నమోదు చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సీహెచ్ శ్రీనివాస్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.మిర్చి రైతుల్ని పరామర్శించాలంటూ జగన్ గుంటూరు యార్డుకు వెళ్లారు. అక్కడ జగన్ పర్యటన కారణంగా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డుపై వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తల వాహనాలను నిలిపివేయడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. మిర్చియార్డులోకి సరకు తెచ్చే వాహనాలతో పాటు పంటలు అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు ఇబ్బందిగా మారింది. మిర్చిలోడు లారీలు, వ్యాన్లు రోడ్డుపైనే నిలిచిపోయాయి.. దీంతో కొద్దిసేపు వాహనాల రాకపోలకు అంతరాయం కూడా ఏర్పడింది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేశారు.వైఎస్ జగన్, ఆయన అనుచరులపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో గుంటూరు మిర్చియార్డుకు ఎలా వెళతారని.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగన్ రైతులపై ప్రేమ ఉన్నట్లు జగన్ మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో రైతులతో పాటు అన్ని వర్గాలను ముంచిన జగన్.. రైతు భరోసా నిధులు ఇవ్వకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి లేఖ రాశారన్నారు మంత్రి స్వామి. గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి.. ప్రశ్నించిన వారిని నిర్బంధించింది వాస్తవం కాదా అన్నారు. వల్లభనేని వంశీ అరెస్టుపై ప్రజలను తప్పుదారి పట్టించేలా జగన్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీకి చెందిన దళిత నాయకులు జైలులో ఉంటే జగన్ ఎందుకు వెళ్లలేదన్నారు. సప్త సముద్రాల అవతల ఉన్న అధికారులను పట్టుకొస్తామని చెబుతున్న జగన్.. అవి దాటాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలని సెటైర్లు పేల్చారు. మొత్తం మీద వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటనతో రాజకీయాలు వేడెక్కగా.. వైఎస్ జగన్‌పై కేసు అంశం ఆసక్తికరంగా మారింది. మరి కేసు నమోదు కావడంపై వైఎస్సార్‌సీపీ నేతలు ఎలా స్పందిస్తారో చూడాలి.

# తిరుమలలో మరోసారి అదే సీన్ రిపీట్.. ఆగమశాస్త్ర నిబంధనలు పట్టవా!

అమరావతి :తిరుమలలో మళ్లీ అదే సీన్ రిపీట్ అయ్యింది.. మరోసారి శ్రీవారి ఆలయం మీదుగా విమానం వెళ్లింది. గురువారం ఉదయం ఆలయం మీదుగా విమానం చక్కర్లు కొట్టింది. కొందరు భక్తులు విమానం వెళుతుండగా వీడియో తీశారు. ఆగమ శాస్త్రం ప్రకారం తిరుమల పరిసరాల్లో ఎలాంటి విమానాలు వెళ్లకూడదు.. ఎప్పటి నుంచో తిరుమలను నో ఫ్లై జోన్‌గా ప్రకటించాలని టీటీడీ కోరుతోంది. అయితే కేంద్రం మాత్రం కుదరదని చెప్పింది.తిరుమలలో మరోసారి శ్రీవారి ఆలయ సమీపంలో విమానం వెళ్లింది. గురువారం ఉదయం ఓ విమానం తిరుమల శ్రీవారి ఆలయానికి దగ్గరగా వెళ్లింది. కొందరు భక్తులు విమానం వెళ్లే సమయంలో మొబైల్స్‌లో వీడియో తీశారు. అయితే ఆగమశాస్త్రం ప్రకారం తిరుమలపై ఎటువంటి విమానాలు వెళ్లకూడదని చెబుతారు. దీనిపై టీటీడీ గతంలోనూ కేంద్ర పౌరవిమానయాన శాఖ దృష్టికి తీసుకెళ్లింది.. తిరుమలను నో ఫ్లై జోన్‌గా ప్రకటించాలని కోరింది. అయితే తిరుమలలో నో ఫ్లై జోన్ నిబంధన అమలు చేయడం వీలుకాదని కేంద్రం తెలిపింది.అయితే ఆగమశాస్త్రం ప్రకారం శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు వెళ్లకూడదని.. అపచారం అంటున్నారు. గతంలో తిరుమల శ్రీవారి ఆలయానికి అతి సమీపంలో హెలికాప్టర్లు కూడా చక్కర్లు కొట్టాయి. అయితే ఇలా విమానం, హెలికాప్టర్లు వెళ్లిన ప్రతిసారి విజిలెన్స్ సిబ్బంది అలర్ట్ అవుతోంది.. వివరాలు ఆరా తీస్తోంది. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటంపై టీటీడీ భద్రతాధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తిరుమల శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు, హెలికాప్టర్లు వెళ్లడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ఇటీవల హోంమంత్రి వంగలపూడి అనిత తిరులమను నో ఫ్లై జోన్‌గా ప్రకటించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

తిరుమలలో అనంతాళ్వారు 971వ అవతారోత్సవం శ్రీవైష్ణవ భక్తుడు, ఆళ్వారులలో ప్రముఖుడైన శ్రీ అనంతాళ్వా రు 971వ అవతారోత్సవాన్ని ఫిబ్రవరి 23వ తేదీన తిరుమల లోని శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అనంతాళ్వార్ బోధనలు, రచనలపై సదస్సు నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం జరుగనుంది.సాధారణంగా అనంతళ్వారు జననం చైత్రమాసంలో తమిళనాడులో సంభవించినా తిరుమలలో ఆయన కాలుమోపిన దినాన్ని అవతారోత్సవంగా వారి వంశీకులు పరిగణిస్తున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా స్థిరపడిన అనంతాళ్వారు వంశీయులు తిరుమలలోని పురశైవారి తోటలో (అనంతాళ్వారు తోట) కలసి ప్రత్యేక పూజలు, దివ్యప్రబంధ పాశుర పారాయణం, ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పురాణాల ప్రకారం శ్రీ అనంతాళ్వారు సాక్షాత్తు ఆదిశేషుని రూపంగా మరో శ్రీవైష్ణవ భక్తాగ్రేశ్వరుడు శ్రీరామానుజాచార్యు లతో కలిసి అవిర్భవించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రామానుజాచార్యుని అభిమతానుసారమే శిష్యుడైన అనంతా ళ్వారు తిరుమలకు వేంచేసి స్వామివారి పుష్ప కైంకర్యానికి శ్రీకారం చుట్టినట్లు పురాణ కథనాలు ఉన్నాయి.అందులో భాగంగానే ఒకనాడు అనంతాళ్వారు నిండు గర్భిణియైన తన భార్యతో కలిసి స్వామివారి ఆలయం చెంత ఒక పూలతోటను ఏర్పాటు చేస్తుండగా బాలుని రూపంలో సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రత్యక్షమయ్యాడు. తాను కాదన్నా తన భార్యకు పనులలో చేదోడువాదోడుగా ఉద్యానవన నిర్మాణంలో సహకరించాడన్న కోపంతో అనంతాళ్వారు ఆ బాలునిపై తన చేతిలో ఉన్న గునపాన్ని విసిరాడు. మరునాడు స్వామివారి మూలవిరాట్టు చుబుకం నుంచి రక్తస్రావం చూసి తాను చేసిన పొరపాటుకు పశ్చాత్తాపం చెందాడు. వెంటనే స్వామివారి గాయానికి కర్పూరపు ముద్దను అంటించి తన అపారభక్తిని చాటుకున్నాడు. తద్వారా శ్రీవేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రుడయ్యాడు. నేటికీ స్వామివారి చుబుకానికి కర్పూరాన్ని అంటించడం అనంతాళ్వారు దివ్యగాథను స్ఫురిం పచేస్తుంది. అదే విధంగా నేటికీ మహాద్వారం చెంత అనంతా ళ్వారు స్వామివారిపై విసిరిన గునపం కూడా భక్తులకు దర్శనమిస్తోంది.

# వైఎస్ జగన్‌కు మొహం చెల్లదు.. ఆ ధైర్యం లేదు: వైఎస్ షర్మిల



అమరావతి :విజయవాడ జైల్లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించడంపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించాల్సిన వైసీపీకి అసెంబ్లీకి వెళ్ళే దమ్ము లేదన్నారు. కానీ నేరస్థులను, దౌర్జన్యం చేసిన వాళ్లను జైలుకెళ్లి పరామర్శించే సమయం మాత్రం వైఎస్ జగన్‌కు ఉందంటూ సెటైర్లు పేల్చారు. మొహం చెల్లడం లేదు.. అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేదన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌కు ప్రజల కోసం అసెంబ్లీకి వెళ్లేందుకు మొహం చెల్లదని.. కానీ నేరస్థులను, దౌర్జన్యం చేసిన వాళ్లను జైలుకు వెళ్లి పరామర్శించేందుకు సమయం ఉంటుందా అంటూ సెటైర్లు పేల్చారు. అసెంబ్లీకి వెళ్లనివారు వెంటనే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. పథకాల అమలు ఎప్పుడు అని అడిగితే 9 నెలల్లో 90 కారణాలు చెప్పారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలపై , సూపర్ సిక్స్ పథకాలపై మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈనెల 28న ప్రవేశపెట్టే బడ్జెట్ లో సూపర్ సిక్స్ పథకాలకు అగ్రభాగం నిధులు కేటాయించండి. అన్ని పథకాలను ఈ ఏడాది నుంచే అమలు చేయండి. ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోండి' అన్నారు.'ఇక కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించాల్సిన %జూ%కి అసెంబ్లీకి వెళ్లే దమ్ములేదు. జగన్ మోహన్ రెడ్డి గారికి నేరస్థులను, దౌర్జన్యం చేసిన వాళ్లను జైలుకెళ్లి పరామర్శించే సమయం ఉంటుంది కానీ.. ప్రజల కోసం అసెంబ్లీకి వెళ్లేందుకు మాత్రం మొహం చెల్లదు. ప్రెస్ మీట్ లు పెట్టి పురాణం అంతా చెప్పే తీరిక దొరుకుతుంది కానీ అసెంబ్లీలో పాలకపక్షాన్ని నిలదీసే ధైర్యం జగన్ గారికి లేదు. ప్రజలు 11 మందిని గెలిపిస్తే శాసనసభకు రాకుండా మారం చేసే వైసీపీ అధ్యక్షుడికి, పార్టీ ఎమ్మెల్యేలకు ప్రజల మధ్య తిరిగే అర్హత లేదు. ప్రజల సమస్యల మీద మాట్లాడే నైతికత అసలే లేదు. వైసీపీ ఎమ్మెల్యేలు ఈ సారైనా అసెంబ్లీకి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నాం. సభా వేదికగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి. ఈ సారి కూడా అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేకుంటే వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామాలు చేయాలి' అని డిమాండ్ చేశారు.

# ఏపీలో ప్రస్తుతం మిర్చి ధర ఎంతుంది? జగన్ ఏమంటున్నారు..? బాబు యాక్షన్ ఎలా ఉంది..?

అమరావతి : గత సీజన్ వరకు మిర్చి ధర 21వేలకు పైగా పలికింది. అయితే.. సడెన్‌గా 13 వేలకు పడిపోవడం రైతులకు షాకిచ్చింది. అంతేకాదు క్వాలిటీ లేదంటూ కొన్ని చోట్ల తొలి కోత కాయ కూడా 10 వేలు నుంచి 12 వేలకే అడుగుతున్నారు. దాంతో మహమ్మారి తెగుళ్ల నుంచి పంటను కాపాడుకున్న మిర్చి రైతులు లబోదిబోమంటున్నారు. ధర పతనంతో ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే.. వైసీపీ అధినేత జగన్.. గుంటూరు మిర్చి యార్డ్‌ను సందర్శించడం కాకరేపింది. మిర్చి రైతులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జగన్. 13వేల ధరతో మిరప రైతులకు పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పంటలకు మద్దతు ధరలు కల్పించాలని.. లేనిపక్షంలో రైతుల తరపున పోరాటాలకు దిగుతామని జగన్ హెచ్చరించారు.ఇక.. రైతుల ఆందోళనలతో మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. మిర్చి రైతులను ఆదుకోవాలంటూ కేంద్రానికి లేఖ రాశారు. ధరల స్థిరీకరణ నిధి కింద రేటు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ఏపీలో మిర్చి పంటలు దెబ్బతిన్నాయని.. మిర్చి రైతుల సమస్యను ప్రత్యేక కేసుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరారు. అలాగే.. రేపటి ఢిల్లీ పర్యటనలో మిర్చి రైతుల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.మరోవైపు.. మిర్చి రైతుల విషయంలో జగన్ కామెంట్స్‌పై ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రియాక్ట్ అయ్యారు. జగన్ తీరు కరెక్ట్ కాదని.. మిర్చికి మద్దతు ధర పెడితే అంతకుమించి రేటు పలకదని గుర్తుంచుకోవాలన్నారు. మిర్చి రైతుకు ఎక్కువ మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని.. కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు.

# బీటెక్ కన్వీనర్ సీట్లలో 15% నాన్‌లోకల్ కోటా ఎత్తివేత.. ఇకపై సీట్లన్నీ మనకేనా?



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపులో నాన్ లోకల్ విధానం పూర్తిగా రద్దుకానుంది. ఈ మేరకు ఉన్నత వర్గాలు వెల్లడించాయి. గతంలో కన్వీనర్ కోటా కింద బీటెక్ సీట్లన్నీ రాష్ట్ర విద్యార్థుకు మాత్రమే కాకుండా నాన్ లోకల్ కింద 15 శాతం అన్ రిజర్వ్‌డ్ కోటాలో కేటాయించేవారు. అయితే తెలుగు రాష్ట్రాల విభజన నిబంధనల ప్రకారం పదేళ్లు పూర్తి కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు ఈసారి ఇంజనీరింగ్ సీట్లు దక్కే అవకాశం లేదు.ఇప్పటివరకు ఇంజినీరింగ్ సీట్లను 70 శాతం కన్వీనర్ కోటా, 30 శాతం బి కేటగిరీ (యాజమాన్యం) కింద భర్తీ చేస్తున్నారు. కన్వీనర్ కోటాలోని సీట్లలో 85 శాతం తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులకే కేటాయించేవారు. మిగిలిన 15 శాతం సీట్లకు తెలంగాణతోపాటు ఏపీ విద్యార్థులు కూడా పోటీపడేందుకు అవకాశం ఉండేది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తి అయినందున స్థానికత, స్థానికేతర కోటా తదితర అంశాల విషయంలో అధ్యయనం చేసేందుకు గత ఏడాది డిసెంబరులో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయగా.. ఆ కమిటీ తాజాగా ప్రభుత్వానికి నివేదికను అందజేసింది. కన్వీనర్ కోటా సీట్లన్నీ రాష్ట్ర విద్యార్థులకే కేటాయించాలని పేర్కొంది. ఇందులో 95 శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులకు, మిగిలిన 5 శాతం ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులకు ఇవ్వాలని కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. ఈ మేరకు 95-5 కోటాపై ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించినట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. ఈ నిబంధనల మేరకే ఈఏపీసెట్ నోటిఫికేషన్ కూడా జారీ చేస్తున్నామని ఆయన తెలిపారు.కమిటీ సిఫారసును ప్రభుత్వం ఆమోదిస్తే తెలంగాణ విద్యార్థులకు మొత్తం ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. గతంలో 15 శాతం అన్ రిజర్వ్‌డ్ కోటాలో మొత్తం 12 వేల సీట్లు ఉండేవి. ఇందులో 4 నుంచి 5 వేల వరకు సీట్లు మెరిట్ ఆధారంగా ఏపీ విద్యార్థులు పొందేవారు. తాజాగా నాన్‌లోకల్ కోటా రద్దు కానుండటంతో ఇకపై ఏపీ విద్యార్థులు తెలంగాణలో ఇంనీరింగ్ చేసే అవకాశం పూర్తిగా కోల్పోనున్నారు. కాగా తెలంగాణ ఈఏపీసెట్ 2025 నోటిఫికేషన్ గురువారం మధ్యాహ్నం విడుదల కానున్నట్లు ఇప్పటికే ఉన్నత విద్యామండలి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# దూసుకొస్తున్న మెట్రో..! ఊపందుకున్న విస్తరణ పనులు..

హైదరాబాద్ : జేబీఎస్ నుండి మేడ్చల్ 24 కి.మీ, జేబీఎస్ నుంచి శామీర్ పేట్ 21 కి.మీ మెట్రో కారిడార్‌లకు డీపీఆర్‌లకోసం అవసరమైన సర్వే పనులు వేగంగా సాగుతున్నాయి.. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ డీపీఆర్ ల తయారీకి ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు, పర్యావరణ ప్రభావ అధ్యయనం చేయాలని గుర్తించింది. ట్రాఫిక్ సర్వేకు సంబంధించిన అధ్యయనంలో ప్రతిపాదిత కారిడార్లలో రోజు వారీ ప్రయాణికుల సంఖ్య, భవిష్యత్తులో వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణికుల్లో మెట్రో రైలుకు మారే అవకాశాలు, మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల్లో ప్రయాణికుల రద్దీ వంటి అనేక అంశాలను పరిశీలించనున్నారు. ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, దినసరికూలీలపై ప్రాజెక్టు ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేస్తారు.భూసామర్థ్య పరీక్షల్లో మెట్రో మార్గాలలో మట్టి మరియు రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు, భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేస్తారు. ప్రతీ అర కిలోమీటర్ కి ఒక బోర్ హోల్ చొప్పున భూసామర్థ్య పరీక్షల నమూనాలు తీసుకుంటారు. ఒక్కొక్క బోర్ హోల్‌ను యాభై అడుగుల లోతు వరకు డ్రిల్లింగ్ చేసి, భూమి అంతరపొరల గట్టితనంను పరిశీలిస్తారు. ఇప్పటికే హెచ్ఎండీఏ , జాతీయ రహదారుల సంస్థ కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం మెట్రో సంస్థ జేబీఎస్ - మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జేబీఎస్ - శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల భూసామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయి. ఈ నెలాఖరులోగా మొత్తం అన్నిప్రాంతాల్లో పరీక్షలు పూర్తవుతాయని అధికారులు అంటున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు అంటున్నారు. మార్చి వరకు ఈ రెండు రూట్‌లతోపాటు.. ఫోర్త్ సిటీ డీపీఆర్ సిద్దం చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ అందిస్తామని అంటున్నారు అధికారులు.

# ఇక ఏడాదికి 2 సార్లు 10, 12 తరగతుల పరీక్షలు.. ముహూర్తం ఫిక్స్!



హైదరాబాద్ : విద్యార్థులకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించనుంది. అన్నీ కుదిరితే 2026 నుంచే ఈ విధానం కార్యరూపం దాల్చనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ఉన్నతాధికారులతో మంగళవారం సమావేశం జరిగింది. దీనికి సంబంధించిన ముసాయిదాను ఏర్పాటుచేయగా.. వచ్చే సోమవారం నుంచి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది అమలులోకి వస్తే విద్యార్థులకు పరీక్షల స్ట్రెస్ ఇక ఉండదనే చెప్పాలి. అంతేకాదు వారి స్కోర్ మరింత పెంచుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2026-27 విద్యా సంవత్సరం నుంచి గ్లోబల్ కరిక్యులమ్ కూడా అందుబాటులోకి తీసుకురావలని సీబీఎస్సీ బోర్డు యోచిస్తుంది. అంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని సీబీఎస్సీ అనుబంధ స్కూళ్లలో ఒకే విధమైన సిలబస్ ఉంటుందన్నమాట.ఏడాదికి రెండుసార్లు నిర్వహించే బోర్డు పరీక్షల్లో.. విద్యార్థులు ఏ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధిస్తే, వాటినే పరిగణనలోకి తీసుకొంటారు. ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించినా.. విద్యార్థులు రెండుసార్లూ పరీక్షలకు హాజరవ్వడం తప్పనిసరికాదు. జేఈఈ మాదిరిగా 10, 12 తరగతుల విద్యార్థులు కూడా బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరవ్వొచ్చు. ఇది పూర్తిగా విద్యార్థుల ఛాయిస్. అలాగే ఇలా ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షల నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ పది, పన్నెండో తరగతి పరీక్షలను ప్రస్తుతం ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించి మేలో ఫలితాలు వెల్లడిస్తున్నారు. ఫెయిలైన విద్యార్థులకు జూలైలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ పరీక్షల్లోనే ఏదైనా ఒక సబ్జెక్ట్‌లో తమ మార్కులను మెరుగుపర్చు కోవడానికి పాసైన విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ విధానం అమలులో ఉంది. అయితే తాజా విధానం అమల్లోకి వస్తే రెండు బోర్డు పరీక్షల మధ్య నిర్ణీత కాల వ్యవధి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ) ప్రవేశాలపై దీని ప్రభావం ఏ మాత్రం పడకుండా నూతన విద్యా క్యాలెండర్‌ను రూపొందించే అవకాశం ఉంది. దీంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవడానికి తగిన సమయం లభిస్తుంది. ఏడాదికి 2 సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించే విధానం 2026 నుంచి అమలు చేసేందుకు కేంద్రం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది.

# హస్తినలో పవన్ హవా..!



అమరావతి : ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మధ్యాహ్నం 12:35 నిమిషాలకు రామ్‌లీలా మైదాన్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ముఖ్యమంత్రి, మంత్రులూ ప్రమాణం స్వీకారం చేయనున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా వారితో ప్రమాణ స్వీకారం చేయిస్తారు.కొత్త ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ఎన్నికైన విషయం తెలిసిందే. బీజేపీ శాసనసభా పక్షం ఆమెను తమ అధినాయకు రాలిగా ఎన్నుకుంది. కేంద్ర పరిశీలకులు రవిశంకర్ ప్రసాద్, ఓం ప్రకాష్ ధన్‌కర్ సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. ఆ వెంటనే ఆమె లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిశారు.తనకు మద్దతు ఇస్తోన్న శాసన సభ్యుల సంతకాలతో కూడిన లేఖను అందజేశారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలంటూ విజ్ఞప్తి చేశారు. దీనితో కొత్త ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఢిల్లీ రాజ్ నివాస్ విడుదల చేసింది.రేఖా గుప్తాతో పాటు మరో ఆరుమంది- మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, ఆతిష్ సూద్, మన్జిందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్.. మంత్రులుగా ప్రమాణం చేస్తారు.ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఇదివరకే ఆహ్వానం అందింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీలు అయినందున తెలుగుదేశం, జనసేన పార్టీల అధ్యక్షులు, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇందులో పాల్గొంటోన్నారు.కొద్దిసేపటి కిందటే పవన్ కల్యాణ్.. రామ్ లీలా మైదాన్‌కు చేరుకున్నారు. ఇటీవలే ఆయన ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరి వెళ్లిన విషయం తెలిసిందే. భార్య అన్నా లెజ్నోవా, కుమారుడు అకీరా నందన్‌తో కలిసి మహా కుంభమేళాలో పుణ్యస్నానాలను ఆచరించారు. ఆలయాలను సందర్శించారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనడానికి బుధవారం సాయంత్రమే ఢిల్లీకి వచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు, ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్ ముఖ్యమంత్రులు దీనికి హాజరు కానున్నారు. బాలీవుడ్ సెలెబ్రిటీలు అక్షయ్ కుమార్, వివేక్ ఒబెరాయ్, ఎంపీ హేమామాలిని, కిరణ్ ఖేర్ దీనికి హాజరు కానున్నారు. ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# కర్నూలులో బెంచ్ ఏర్పాటు పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు..!




అమరావతి :కర్నూలులో బెంచ్ ఏర్పాటుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రాసిన లేఖకు తామేమీ కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. బెంచ్ ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించేందుకు న్యాయమూర్తులతో కమిటీ వేశామని పేర్కొంది. ఆ కమిటీ నిర్ణయం వెల్లడించే వరకు వేచిచూడాలని హైకోర్టు స్పష్టంచేసింది.

కర్నూలులో హైకోర్టు బెంచ్ : కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా ప్రభుత్వంలో కసరత్తు మొదలైంది. ఇప్పటికే ఈ మేర కు హైకోర్టుకు లేఖ రాసింది. కర్నూలులో బెంచ్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల పై జిల్లా కలెక్టర్ సైతం ప్రతిపాదనలు సిద్దం చేసారు. కాగా, హైకోర్టులో కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయవాదులు తాండవ యోగేశ్, తురగా సాయిసూర్య వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణకు వచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్ విచారణ సమయంలో కీలక వ్యాఖ్యలు చేసింది.

కమిటీ నివేదిక : కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించేందుకు న్యాయమూర్తు లతో కమిటీ వేశామని గుర్తు చేసింది. అది నిర్ణయం వెల్లడించే వరకు వేచిచూడాలని హైకోర్టు స్పష్టంచేసింది. కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఎవరూ ఊహించలేరు కదా అని వ్యాఖ్యానించింది. ఆ నివేదికను ఫుల్ కోర్టు ముందుపెట్టి బెంచ్ ఏర్పాటుపై ఓ నిర్ణయానికి వస్తామని వెల్లడించింది. గుంటూరులో హైకోర్టు బెంచ్ కోసం 1993లో న్యాయవాదులు 103 రోజుల పాటు ఆందోళన చేసిన విషయాన్ని గుర్తు చేసిన పిటీషన్..ఆ సమయంలో బెంచ్ ఏర్పాటును అప్పటి సీజే తిరస్కరించారని కోర్టుకు వివరించారు.

తుది నిర్ణయం కాదు : ఏపీ న్యాయశాఖ కార్యదర్శి గతేడాది అక్టోబరు 28న హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు రాసిన లేఖలో ప్రస్తావించారని వివరించారు. ఈ లేఖను పరిశీలిస్తే బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి, కార్యదర్శి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లుగా ఉందని.. ఇది న్యాయవ్యవస్థ అధికారంలో జోక్యం చేసుకోవడ మేనని అన్నారు. ధర్మాసనం స్పందిస్తూ.. ముఖ్యమంత్రి, న్యాయశాఖ కార్యదర్శి నిర్ణయాలకు తాము కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంది. కర్నూలులో బెంచ్ ఏర్పాటు అవసరం ఉందో, లేదో అధ్యయనం చేస్తామని వెల్లడించింది. ఇతర రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయో నివేదిక తెప్పించుకున్నామని పేర్కొంది. బెంచ్ ఏర్పాటు విషయంలో స్వతంత్రంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసింది.

# Kashmir MBBS Student Levels Ragging Allegations On Senior

A shocking incident of ragging has been reported from Karnataka's Al-Ameen Medical College in Vijayapura According to the reports, some seniors misbehaved with a second-year MBBS student named Hameem, from Anantnag, Jammu and Kashmir. Hameed alleged that college seniors made him sing and dance forcefully.The incident reportedly happened during a college cricket match between the 2019 and 2022 batch students on Tuesday evening.Reports said Hameem was instructed by a senior to remain outside the boundary line. He complied without objection, observing from afar. However, tensions escalated when seniors confronted him, questioning his presence and demanded him to leave. Hameem stood his ground.The situation worsened when some seniors allegedly forced Hameem to sing and dance for their entertainment.The victim alleged that the senior also tried to coerce him into a car. When he tried to record the incident on his phone, their aggression intensified. Later that night, a group of six to eight individuals barged into his hostel room.In the hostel room, they assaulted Hameem and compelled him to record an apology video under duress. "You have four more years here. We are locals-imagine how terrible we can make your life," they threatened him. They also warned him against playing cricket for the rest of his college tenure.Nasir Khuehami, National Convenor of the Jammu and Kashmir Students Association, condemned this attack in a statement. He described it as a "deeply disturbing" case of ragging and violence. In a social media post, he urged Karnataka's Chief Minister to intervene personally."We urge the Karnataka Chief Minister to personally intervene in this matter, ensure swift justice for the victim, and take strict action against those responsible to prevent such incidents from recurring in educational institutions," Khuehami stated.

# Tirupati Temple Board Member Abuses Staff, Caught On Camera



Tirumala Tirupati Devasthanams (TTD) board is once again in headlines. A viral video of TTD member S Naresh Kumar has created a buzz on the internet as he is abusing one of the Tirumala Tirupati Devasthanams staff. The TTD viral video shows S Naresh Kumar verbally abusing at the exit gate after he completed his darshan.It was learned that Naresh Kumar wanted to enter through the Maha Dvaram, the main door. At that time, the door was temporarily closed for VIPs. The TTD staff member tried to make him understand the restriction, explaining that no VIPs were allowed through that route, but he got upset because of the same.The video has elicited mixed reactions on social media platforms. While some devotees have condemned Naresh Kumar's behaviour, others have questioned the enforcement of VIP restrictions at the temple. The incident has become a topic of debate among netizens.Despite a notice put up by TTD officials reinforcing the rule, Naresh Kumar became visibly angry and began hurling abuses at the staff member. In the video, he can be heard calling the attendant a "third-class fellow" and ordering him to "get out" while pushing him aside.The YSR Congress Party (YSRCP) also shared the video on social media platform X with the hashtag #SaveTirumalaFromTDP. In their post, they criticised Naresh Kumar's actions: "TTD board member hurls abuses in the presence of Srivari. TTD employee stops TTD board member Naresh Kumar for not allowing him to enter through the main gate. Naresh Kumar scolds the employee, calling him a third-class son without any reason, forgetting that he is in the presence of Srivari. You gave the post of TTD board member to such uncivilised people... Shame on you N Chandrababu Naidu @ncbn."

# Former Cricketer And Selector Milind Rege Dies Aged 76

Former Mumbai captain and selector Milind Rege, a highly respected figure in domestic cricket, died after suffering a heart attack on Wednesday, just days after turning 76. Rege, who turned 76 last Sunday, was admitted in the intensive care unit of the Breach Candy Hospital here and passed away around 6am on Wednesday morning.He is survived by his wife and two sons. The all-rounder had suffered a heart attack at the age of 26 but returned to the cricket field and even captained Mumbai in the Ranji Trophy. He played 52 First-Class matches between 1966-67 and 1977-78, taking 126 wickets with his right-arm off-break bowling.He also contributed with the bat, scoring 1,532 runs at an average of 23.56. Legendary batter Sachin Tendulkar recalled Rege's contribution in the early days of his career."Sad to hear about Milind Rege Sir's passing. He was a true Mumbai cricketer with immense contributions to the city's cricket. He and other CCI members saw potential in me and asked me to play for CCI, which, as I look back now, was a landmark moment in my career," Tendulkar wrote on 'X' in a tribute.

# Singaperumal Koil Flyover Opens In Chennai: Cost, Connectivity & Key Details



After a prolonged wait, the railway flyover at Singaperumal Koil has finally been inaugurated. The project, which had been a pressing demand of local residents and daily commuters, is now set to ease traffic congestion and enhance connectivity.Originally scheduled for completion by December 2024, the inauguration of the flyover has brought immense relief to thousands who rely on this busy stretch.Singaperumal Koil, a key transit hub, connects over 30 villages. For years, the railway crossing caused massive traffic snarls, often leading to long queues extending up to 2 kilometers on the National Highway. The frequent closure of the crossing for passing express trains only worsened the situation, creating daily struggles for motorists.With the new flyover in place, vehicles can now move freely without interruption, significantly reducing congestion. It also ensures smoother travel on the crucial Singaperumal Koil-Sriperumbudur Road, benefiting workers and industries in Oragadam SIPCOT and nearby regions.

Infrastructure Development on the Rise

Built at a cost of ?90.74 crore, the flyover seamlessly links Guduvancheri to Singaperumal Koil, providing much-needed respite to travelers from Padappai and Oragadam. Beyond improving traffic movement, the project is expected to trigger economic development. The improved infrastructure is likely to attract commercial investments, leading to the establishment of malls, shopping complexes, and residential projects along the Oragadam Road.For residents and commuters, the opening of the flyover marks the end of years of frustration and the beginning of a smoother, more efficient travel experience.

# Did US Govt Under Biden Try To Interfere In Indian Elections To Defeat PM Modi? Trump's Explosive Claims

US President Donald Trump on Wednesday made an explosive claim hinting at an interference by the US government under the previous Biden administration in the Indian elections.

What Trump Said?

Addressing the FII PRIORITY Summit, US President Donald Trump says, "... Why do we need to spend $21 million on voter turnout in India? I guess they were trying to get somebody else elected. We have got to tell the Indian Government... This is a total breakthrough..."Did Biden-Led US Govt Try To Interfere In Indian Elections To Defeat PM Modi Govt Trump s Explosive Claims His statement comes a day after he defended his move to cancel USD 21 million fund marked for 'Voter Turnout in India'.Trump claimed that India is a growing economy with high taxation rates and that the country does not need such financial support after signing executive orders at Mar-a-Lago .#WATCH | Miami, Florida | Addressing the FII PRIORITY Summit, US President Donald Trump says, "... Why do we need to spend million on voter turnout in India? I guess they were trying to get somebody else elected. We have got to tell the Indian Government... This is a total… pic.twitter.com/ oxmk6268o



W"Why are we giving USD 21 million to India? They have a lot more money. They are one of the highest taxing countries in the world in terms of us; we can hardly get in there because their tariffs are so high. I have a lot of respect for India and their Prime Minister, but giving USD 21 million for voter turnout?" ANI quoted Trump as saying.The BJP had termed the funding as "external interference" in India's electoral process. "$21M for voter turnout? This definitely is external interference in India's electoral process. Who gains from this? Not the ruling party for sure!" said BJP national spokesperson Amit Malviya.Earlier, the BJP leader accused billionaire investor George Soros have links with the Gandhis. "Once again, it is George Soros, a known associate of the Congress party and the Gandhis, whose shadow looms over our electoral process," Malviya added.His post read: "In 2012, under the leadership of S.Y. Quraishi, the Election Commission signed an MoU with The Inter national Foundation for Electoral Systems-an organization linked to George Soros's Open Society Foundation, which is primarily funded by USAID.Ironically, those questioning the transparent and inclusive process of appointing India's Election Commissioner-a first in our democracy, where previously the Prime Minister alone made the decision-had no hesitation in handing over the entire Election Commission of India to foreign operators.It is becoming increasingly evident that the Congress-led UPA systematically enabled the infiltration of India's institutions by forces opposed to the nation's interests-those who seek to weaken India at every opportunity."In the 2024 elections, PM Modi-led BJP, who was predicted to get a landslide majority, failed to cross the majority mark and fell short of 32 seats. However, the government was formed with the support of the JDU, TDP and other smaller parties.

# Water Quality Is Ok For Bathing: CM Yogi Assures Mahakumbh Devotees



A day after the Pollution Control Board raised concerns over the quality of the water at some Ghats during the ongoing Mahakumbh, Uttar Pradesh Chief Minister Yogi Adityanath has stepped up to say that Sangam water is safe for bathing.A day ago, West Bengal CM Mamata Banerjee slammed UP Government over mismanagement and faecal bacteria reports, after which, CM Yogi has hit back stating "Any particular party or government does not organise this event-it belongs to society, while the government is only facilitating it."According to the government data, 56 crore 26 lakh devotees have taken a holy dip at the Triveni Sangam in Prayagraj till now. He highlighted that seven days of the festival remain, underscoring its significance and widespread participation.The Chief Minister expressed his condolences to those affected by the stampede on January 29 and to families of devotees who died in accidents while returning from their pilgrimage. "We pay tribute to them, and our thoughts are with their families. The government stands with them," he said, urging against politicising these incidents.In a statement made during the UP assembly session, CM Yogi Adityanath pointed out that over 56.25 crore devotees had already participated in the holy dip at Prayagraj. He criticised baseless allegations and fake videos targeting Sanatan Dharma, Maa Ganga, India, or the Maha Kumbh as acts undermining the faith of millions.

# Dictator Without Elections

Ukrainian President Volodymyr Zelensky over the ongoing Ukraine-Russia war, accusing him of doing a "terrible job".Trump attacked Zelensky first on social media where he called him "A Dictator without Elections". On his social media page, he wrote, "A Dictator without Elections, Zelenskyy better move fast or he is not going to have a Country left,"Later at a press conference held at his Florida residence, the US President said, "Russia wants to do something. They want to stop the barbarianism that's going on over there. Soldiers are being killed by thousands on a weekly basis. Apart from Russian and Ukrainian soldiers, a lot of Koreans have been killed. We want to end it. It's a senseless war. It should have never happened."The US President's outburst comes a day after Zelensky skipped a crucial negotiation meeting with Russia. The Ukrainian President had claimed that his country would not accept a peace deal that was negotiated on its behalf.He said, "We have this place at the table at the very beginning, and we are the first who are at this table because the war is in Ukraine," Zelensky added, noting that Ukrainians would never accept a peace deal that was negotiated on their behalf."We are thankful for all the support, unity in the U.S. around Ukraine support - even bipartisan support - we are thankful for all of this, but there is no leader in the world that can make a deal with (Russian President Vladimir) Putin without us, about us."On the other hand, Trump on his social media page wrote, "Think of it, a modestly successful comedian, Volodymyr Zelenskyy, talked the United States of America into spending $350 billion dollars, to go into a war that couldn't be won, that never had to start, but a war that he, without the US and "TRUMP," will never be able to settle."The post added, "The United States has spent $200 billion dollars more than Europe, and Europe's money is guaranteed, while the United States will get nothing back. Why didn't sleepy Joe Biden demand equalization, in that this war is far more important to Europe than it is to us -- We have a big, beautiful ocean as separation. On top of this, Zelenskyy admits that half of the money we sent him is "MISSING." He refuses to have elections, is very low in Ukrainian polls, and the only thing he was good at was playing Biden "like a fiddle." A Dictator without Elections, Zelenskyy better move fast or he is not going to have a country left."

# Who Is Rekha Gupta? New Chief Minister Of Delhi



Rekha Gupta, also known as Rekha Rani, will be the new chief minister of Delhi, is a seasoned politician from Delhi with a rich background in student leadership. She served as General Secretary of Delhi BJP, National Vice President of BJP's Mahila Morcha and now she will take charge as New CM.Rekha Gupta's political career began in student politics when she was elected President of the Delhi University Students' Union (DUSU) from 1996 to 1997. She later entered mainstream politics by winning the Delhi Councillor elections from Uttari Pitampura (Ward 54) in 2007 and was re-elected in 2012. Her experience includes serving as Mayor of the South Delhi Municipal Corporation.In the 2025 Delhi Assembly Election, Gupta secured victory in the Shalimar Bhag (North-West) constituency with 68,200 votes. Her legal background complements her political career, making her a strong contender for leadership positions within the party.Rekha Gupta's extensive experience and leadership roles make her a potential frontrunner for the Chief Minister's seat. Reports suggest that her tenure as Mayor and active involvement in BJP initiatives could influence the party's decision to prefer a woman CM for Delhi.The announcement of the new CM was postponed due to Prime Minister Narendra Modi's return from an overseas trip. The central observers will evaluate ground conditions before finalising their decision on both the CM and six other ministers. Unlike other states, it is reported that Delhi may not appoint a Deputy CM.

# Kejriwal, Atishi, Amit Shah, Rajnath Congratulate Rekha Gupta, BJP's Pick For New Chief Minister Of Delhi



Soon after the Bharatiya Janata Party (BJP) legislative meeting, senior leaders and observers Ravi Shankar Prasad and OP Dhankar announced Rekha Gupta's name to be the Next Chief Minister of Delhi, former chief minister of Delhi and Aam Aadmi Party supremo Arvind Kejriwal extended all the luck to Rekha Gupta.Arvind Kejriwal, in a post on X, in Hindi, said, "Many congratulations to Rekha Gupta ji on becoming the Chief Minister of Delhi. I hope that she will fulfill all the promises made to the people of Delhi. We will support her in every work for the development and welfare of the people of Delhi. "Incumbent CM Atishi also congratulated Rekha Gupta. She said, "I congratulate Rekha Gupta for becoming the CM...I hope that the BJP will fulfil all the promises that they have made to the people of Delhi...I would like to say from the AAP front that our party is always ready to extend our support to the BJP for the development work here...She will be the fourth CM of Delhi, and it is a very good thing that women are showing up in politics with great enthusiasm..."Rekha Gupta, who started her political journey as ABVP worker, then became a Municipal councillor, Mayor, and now, first-time MLA has been picked to lead Delhi. She will be the 4th Chief Minister of Delhi following Sushma Swaraj, Sheila Dikshit, and Atishi.Senior BJP leaders and Union Ministers Amit Shah and Rajnath Singh also wished luck to Rekha Gupta to serve her best as next Delhi Chief Minister."Many congratulations and best wishes to Smt. @gupta_rekha ji on being elected as the leader of the BJP Legislative Party in Delhi. I firmly believe that under the guidance of Prime Minister Shri @narendramodi ji and with his efforts, Delhi will become the developed capital of developed India," Rajnath Singh said.Home Minister Amit Shah's post on X reads: "I extend my hearty congratulations and best wishes to Mrs. @gupta_rekha ji on being elected the leader of the BJP Legislative Party.""I have full faith that you will work with dedication in the direction of the resolution taken by Prime Minister Shri @narendramodi ji to make Delhi one of the top capitals of the world. I am confident that the BJP government under your leadership will work day and night to fulfill the hopes and expectations with which the mothers and sisters of Delhi have blessed the BJP."

# Rekha Gupta Sworn In as Delhi CM, Becomes 4th Woman to Hold the Post




Rekha Gupta was sworn in as the Chief Minister of Delhi on Thursday in a grand ceremony at Ramlila Maidan. The event saw the presence of Prime Minister Narendra Modi, top BJP leaders, and NDA chief ministers.With this, Rekha Gupta becomes Delhi's fourth woman Chief Minister, following Sheila Dikshit, Sushma Swaraj, and Atishi. She is also the fourth BJP leader to hold the position after Madan Lal Khurana, Sahib Singh Verma, and Sushma Swaraj.Alongside Gupta, her Council of Ministers also took the oath, marking the BJP's return to power in Delhi after 26 years. The six newly elected MLAs sworn in as ministers include Parvesh Verma, who defeated AAP chief Arvind Kejriwal in New Delhi, along with Ashish Sood, Pankaj Singh, Manjinder Singh Sirsa, Kapil Mishra, and Ravinder Indraj.Gupta was elected as the Leader of the House in the newly formed 8th Delhi Assembly during a BJP legislature party meeting on Wednesday. Later that evening, she staked her claim to form the government, which was accepted by Delhi Lieutenant Governor VK Saxena at Raj Niwas.Gupta secured her victory from the Shalimar Bagh constituency, defeating AAP's Bandana Kumari by over 29,000 votes in the recently concluded Delhi Assembly elections.According to party sources, the new Council of Ministers, led by Rekha Gupta, is expected to hold its first meeting at the Delhi Secretariat around 3 PM. Key initiatives, including the implementation of the Mahila Samriddhi Yojana-providing eligible women with ?2,500 per month-and the Ayushman Bharat health insurance scheme, are likely to be prioritized.The BJP ended AAP's decade-long rule in Delhi by securing 48 out of 70 seats in the Assembly polls held on February 5. The last time the BJP held power in Delhi was from 1993 to 1998.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# మ్యాచ్ మలుపు తిప్పిన మిస్ క్యాచ్.. ఢిల్లీ రెండో విజయం



.......ఈ సారి మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)లో వరుసగా ఛేదించే జట్లే గెలుస్తున్న సంగతి తెలిసిందే. ఆ ఒరవడినే కొనసాగిస్తూ తాజాగా జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయాన్ని అందుకుంది. తద్వారా ఈ సీజన్ లో రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. వడోదరా వేదికగా జరిగిన మ్యాచ్ లో యూపీ వారియర్స్‌పై 7 వికెట్ల తేడాతో గెలిచింది. అనాబెల్ సదర్లాండ్ ఆల్‌రౌండ్ షోతో ఢిల్లీ ఈ విజయాన్ని అందుకోగలిగింది.

**మ్యాచ్ సాగిందిలా..**

167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ లో మెగ్ లానింగ్ (49 బంతుల్లో 12 ఫోర్ల సాయంతో 69 పరుగులు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. అనాబెల్ సదర్లాండ్ (35 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 41 నాటౌట్), మరిజేన్ కాప్ (17 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 29 నాటౌట్) మెరుపులు మెరిపించారు. దీంతో ఢిల్లీ 19.5 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. షెఫాలి (16 బంతుల్లో 3x4, 1x6 సాయంతో 26 పరుగులు) కీలక ఇన్నింగ్స్ ఆడింది. యూపీ బౌలర్లలో గ్రేస్ హారిస్ (1/11), దీప్తి శర్మ (1/27) మంచి ప్రదర్శన చేశారు.

**మలుపు తిప్పిన మిస్ క్యాచ్..**

ఢిల్లీ ఇన్నింగ్స్ మధ్యలో యూపీ బౌలర్లు కాస్త పుంజుకున్నారు. అయినా కూడా ఢిల్లీ బ్యాటర్లు ఆచితూచి ఆడుతూ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. ఢిల్లీ 29 బంతుల్లో 47 పరుగులు చేయాల్సిన దశలో సదర్లాండ్ క్యాచ్‌ను ఎకిల్‌స్టోన్ వదిలేయడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. చివర్లోనూ ఓ క్యాచ్ తో పాటు ఓ రనౌట్ అవకాశాన్ని యూపీ చేజార్చుకుంది.అంతకుముందు ఢిల్లీ ప్లేయర్లలో ఓపెనర్ కిరణ్ నవ్ గిరె (27 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 51 పరుగులు), శ్వేత సెహ్రావత్ (33 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 37 పరుగులు), హెన్రీ (15 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 33 నాటౌట్) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అనాబెల్ 2 వికెట్లు పడగొట్టింది.

# ఆ రెండు తప్పిదాలే మా ఓటమిని శాసించాయి: మహ్మద్ రిజ్వాన్



డెత్ బౌలింగ్ వైఫల్యంతో పాటు పేలవ బ్యాటింగ్ తమ ఓటమిని శాసించిందని పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ అన్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్ 60 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్.. అనూహ్య ఓటమితో తమ అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది.ఈ ఘోర పరాజయంతో పాకిస్థాన్ తమ సెమీస్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. ఈ టోర్నీలో చివరి రెండు మ్యాచ్‌లు గెలిచినా సెమీస్ చేరలేని పరిస్థితిని తెచ్చుకుంది. అంతేకాకుండా న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్‌కు ఇది వరుసగా మూడో పరాజయం. మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన మహ్మద్ రిజ్వాన్.. న్యూజిలాండ్‌ను తక్కువ స్కోర్‌కు కట్టడి చేసి ఉంటే విజయం దక్కేదని అభిప్రాయపడ్డాడు.

భారీ లక్ష్యాన్ని ఊహించలేదు..: 'న్యూజిలాండ్ భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. ఈ టార్గెట్‌ను మేం ఏ మాత్రం ఊహించలేదు. 260 పరుగులు చేస్తుందనుకున్నాం. న్యూజిలాండ్‌ను కట్టడి చేసేందుకు మేం మా సాయశక్తులా ప్రయత్నించాం. అన్ని వ్యూహాలను ఉపయోగించాం. కానీ వారు అద్భుతంగా ఆడి మంచి లక్ష్యాన్ని మా ముందు ఉంచారు. ఈ పిచ్ ఆరంభంలో బ్యాటింగ్‌కు కష్టంగా ఉంటుందని భావించాం. కానీ విల్ యంగ్, టామ్ లాథమ్ ఈజీగా బ్యాటింగ్ చేశారు.

రెండు సార్లు మూమెంటమ్.. : బౌలింగ్ చివర్లో మేం మళ్లీ అదే తప్పిదం చేశాం. లాహోర్ మ్యాచ్ తరహాలోనే న్యూజిలాండ్ భారీ స్కోర్ చేసే అవకాశం ఇచ్చాం. బ్యాటింగ్‌లో మాకు శుభారంభం దక్కలేదు. ఫకార్ జమాన్ గాయంపై స్పష్టత లేదు. అతని రిపోర్ట్స్ ఇంకా రాలేదు. ప్రస్తుతం అతను నొప్పితో బాధపడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో మేం రెండు సార్లు మూమెంటమ్ కోల్పోయాం. డెత్ బౌలింగ్‌లో ఒకసారి.. బ్యాటింగ్ చేసేటప్పుడు పవర్ ప్లేలో రెండో సారి. ఈ ఫలితం మమ్మల్ని తీవ్ర నిరాశకు గురిచేసింది. మేం సాధారణ మ్యాచ్‌లానే ఆడాం. ఈ మ్యాచ్ అయిపోయింది. మిగతా మ్యాచ్‌ల్లోనైనా మేం మెరుగైన ప్రదర్శన చేయాలి.'అని మహమ్మద్ రిజ్వాన్ చెప్పుకొచ్చాడు.

శతక్కొట్టిన విల్ యంగ్, లాథమ్..: ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 330 పరుగులు చేసింది. విల్ యంగ్(113 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 107), టామ్ లాథమ్(104 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118 నాటౌట్) సెంచరీలతో రాణించారు.గ్లేన్ ఫిలిప్స్((39 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/63), హ్యారీస్ రౌఫ్(2/80) రెండేసి వికెట్లు తీయగా.. అబ్రర్ అహ్మద్ ఓ వికెట్ పడగొట్టాడు.

బాబర్ జిడ్డు బ్యాటింగ్..: అనంతరం పాకిస్థాన్ 47.2 ఓవర్లలో 260 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. కుష్దిల్ షా(49 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 69 ), బాబర్ ఆజామ్(90 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 64) హాఫ్ సెంచరీలతో రాణించగా.. సల్మాన్ అఘా(28 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ బౌలర్లలో విల్ రూర్కీ(3/47), మిచెల్ సాంట్నర్(3/66) మూడేసి వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ(2/25) రెండు వికెట్లు పడగొట్టాడు. నాథన్ స్మిత్, మైకేల్ బ్రేస్‌వెల్ తలో వికెట్ తీసారు. బాబర్ జిడ్డు బ్యాటింగ్ పాక్ విజయవకాశాలను దెబ్బతీసింది.

# ఈ వారానికి 'తమిళమే' ముద్దు




సంక్రాంతి సందడి తర్వాత టాలీవుడ్ బాక్సాఫీస్ పడుతూ లేస్తూ సాగుతోంది. పండుగ సీజన్ తర్వాత డల్ అయిన బాక్సాఫీస్.. 'తండేల్'తో పుంజుకున్నట్లే కనిపించింది. కానీ ఆ వీకెండ్ అయ్యాక మళ్లీ కథ మామూలే. గత వారం వచ్చిన ఏ సినిమా మెప్పించలేకపోయింది. జనం అంతో ఇంతో 'తండేల్' సినిమానే చూశారు. ఇక ఈ వారం విషయానికి వస్తే.. బాక్సాఫీస్‌కు కళ తెచ్చే చిత్రాలేవీ కనిపించడం లేదు. తెలుగులో మూణ్నాలుగు సినిమాలు రిలీజవుతున్నా.. వాటికి పెద్దగా బజ్ కనిపించడం లేదు. బ్రహ్మాజీ ముఖ్య పాత్ర పోషించిన 'బాపు' ట్రైలర్‌తో ఆకట్టుకున్నప్పటికీ.. దీనికి పెద్దగా హైప్ లేదు. ధనరాజ్ దర్శకత్వం వహిస్తూ హీరోగా నటించిన 'రామం రాఘవం' పరిస్థితీ అంతంతమాత్రమే. టాక్ బాగుంటే ఈ సినిమాలు పుంజుకునే అవకాశముంది. మిగతా చిత్రాల గురించి చెప్పుకోవడానికి కూడా ఏమీ లేదు.ఉన్నంతలో ఈ వారానికి డబ్బింగ్ సినిమాలే కొంత బజ్ తెచ్చుకున్నాయి. 'లవ్ టుడే'తో తెలుగు ప్రేక్షకులకు చేరువ అయిన తమిళ నటుడు, దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ లీడ్ రోల్ చేసిన 'రిటర్న్ ఆఫ్ ద డ్రాగన్' యూత్ దృష్టిని ఆకర్షిస్తోంది. దీంతో పాటు ధనుష్ దర్శకత్వం వహిస్తూ తన అక్క కొడుకును హీరోగా పరిచయం చేస్తూ తీసిన 'జాబిలమ్మ నీకు అంత కోపమా' కూడా ఓ మోస్తరుగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రాల ట్రైలర్లు యువతను ఆకట్టుకున్నాయి. వీటి పాటలు కూడా బాగానే కనిపిస్తున్నాయి. ఇక హాలీవుడ్ డబ్బింగ్ మూవీ 'కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్'కు దాని ప్రేక్షకులు దానికి ఉండనే ఉన్నారు. మొత్తానికి ఈ వారం డబ్బింగ్ సినిమాలే ఎక్కువ బిజినెస్ చేసే సంకేతాలు కనిపిస్తున్నాయి. 'తండేల్'కు మరో వీకెండ్ అడ్వాంటేజీ ఉండొచ్చు. వచ్చే వారం రానున్న సందీప్ కిషన్ మూవీ 'మజాకా'కు మాత్రం మంచి బజ్‌యే ఉంది.

# పోస్టర్ లోనే కాదు.. మూవీలోనూ ఊర్వశి మిస్!



టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ రీసెంట్ గా డాకు మహారాజ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఆ సినిమా.. సంక్రాంతి కానుకగా థియేటర్లలో రిలీజ్ అయింది. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఆ మూవీ.. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది.ఇప్పుడు ఓటీటీ రిలీజ్ కు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ లో ఫిబ్రవరి 21వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. దీంతో నెట్ ఫ్లిక్స్.. ఇటీవల పోస్టర్ ను రిలీజ్ చేసింది. అయితే సినిమాలో కీలక పాత్ర పోషించిన బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా పిక్ అందులో మిస్ అయింది. దీంతో సోషల్ మీడియాలో చర్చ జరిగింది.ఆ తర్వాత నెట్ ఫ్లిక్స్.. ఆమె పిక్ ను పోస్ట్ చేసింది. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో మరో టాక్ వినిపిస్తోంది. డాకు మహారాజ్ మూవీలో ఊర్వశి ఉన్న సీన్స్ ను నెట్ ఫ్లిక్స్ తొలగించినట్లు ఉందని ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఈ విషయం వైరల్ గా మారగా.. నెటిజన్లు స్పందిస్తున్నారు. కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అయితే డాకు మహారాజ్ లో కీలక పాత్ర పోషించి స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన ఆమె.. ప్రమోషన్స్ లో చురుగ్గా పాల్గొంది. మూవీపై బజ్ క్రియేట్ అవ్వడంలో తన వంతు పాత్ర పోషించింది. అదే సమయంలో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఓ ఈవెంట్ లో సైఫ్ అలీఖాన్ దాడిపై పై స్పందించాల్సిందిగా మీడియా కోరింది.అప్పుడు ఆమె.. డాకు మహరాజ్ సక్సెస్ కావడంతో తన తండ్రి రోలెక్స్ వాచ్ బహుమతిగా ఇచ్చారని చెప్పింది. అమ్మ వజ్రపు ఉంగరం గిఫ్ట్‌గా ఇచ్చిందని తెలిపింది. కానీ, వాటిని బహిరంగంగా ధరించి బయటకు వెళ్లే పరిస్థితి లేదని.. ఎందుకుంటే ఎవరైనా మనపై అలా దాడి చేస్తారనే భయం ఉంటుందని వ్యాఖ్యానించింది. దీంతో అప్పుడు ఫుల్ గా ట్రోల్స్ వచ్చాయి.ఆ తర్వాత తాను అలా అన్నందుకు సిగ్గుపడుతున్నానని, తనను క్షమించమని కోరింది. సైఫ్ పై దాడి దురదృష్టకరమని చెప్పింది. సైఫ్ సర్ గురించి మాట్లాడే సమయంలో ప్రవర్తించిన తీరు పట్ల విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపింది. మరి ఇప్పుడు నెట్ ఫ్లిక్స్.. ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని సీన్స్ ను నెట్ ఫ్లిక్స్ తొలగించిందని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇందులో నిజమెంతో తెలియదు.

# మజాకా ధమాకా రీచ్ ఉంటుందా..?




టికెట్ కొన్న ఆడియన్స్ కి కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ అందిస్తే చాలు అనుకునే దర్శకులు చాలా మంది ఉన్నారు. ఐతే వారిలో ప్రతి సినిమాకు ఆడియన్స్ ని కడుపుబ్బా నవ్వించాలని ప్రయత్నించే దర్శకులు కాస్త తక్కువ. ఐతే ఈ తరం దర్శకుల్లో అలాంటి సినిమాలు చేస్తూ ఆడియన్స్ ని అలరిస్తున్నాడు డైరెక్టర్ నక్కిన త్రినాథరావు. సినిమా అంటే ఆడియన్స్ థియేటర్ లో కూర్చున్నప్పుడు తన కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా ఎంజాయ్ చేయాలని కోరుకుంటాడు. అందుకే త్రినాథ రావు లాంటి ఎంటర్టైన్మెంట్ అందించే దర్శకులకు సక్సెస్ రేటు ఎక్కువ ఉంటుంది.ధమాకా తర్వాత మరో సూపర్ ఎంటర్టైనర్ తో రావాలని చూసిన త్రినాథరావు మజాకా అంటూ మరో అటెంప్ట్ చేశాడు. సందీప్ కిషన్, రీతు వర్మ లీడ్ రోల్స్ లో నటించిన ఈ సినిమాను హాస్య మూవీస్ బ్యానర్ లో రాజేష్ నిర్మించారు. ఏకె ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో అనిల్ సుంకర కూడా ఈ సినిమాను సమర్పిస్తున్నారు. మజాకా సినిమా టీజర్ ఆడియన్స్ ని అలరించింది. టీజర్ తోనే త్రినాథరావు మార్క్ కనిపించింది.అంతేకాదు ఈ మధ్య సంక్రాంతికి వస్తున్నాం సినిమాను లీడ్ కాస్టింగ్ తో ఎలాగైతే సినిమా ప్రమోషన్ చేశారో అలానే ఈ సినిమాను కూడా ప్రమోట్ చేస్తున్నారు. సందీప్ కిషన్ మజాకా మరో ధమాకా అవుతుందా లేదా అన్నది చర్చ జరుగుతుంది. ధమాకా సినిమా ఏకంగా త్రినాథరావుని 100 కోట్ల క్లబ్ లో నిలిచేలా చేసింది. మరి ఆ సినిమా తర్వాత చేసిన మజాకా ఆ రేంజ్ రిజల్ట్ అందుకుంటుందా లేదా అన్నది చూడాలి.మజాకా విషయంలో సందీప్ కిషన్ కూడా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఫిబ్రవరి 26న ఈ సినిమా రిలీజ్ అవుతుంది. సందీప్ కిషన్ మజాకా త్రినాథ రావు మార్క్ ఫన్ ఫిల్డ్ ఎంటర్టైనర్ గా రాబోతుంది. సినిమా సాంగ్ ని రీసెంట్ గా షూట్ చేయగా దాన్ని వెరైటీగా లైవ్ ఇచ్చి సర్ ప్రైజ్ చేశారు చిత్ర యూనిట్. ఇక ఇప్పటికే సినిమా నుంచి రిలీజైన సాంగ్స్ మంచి బజ్ ఏర్పరచగా సినిమా ఏమాత్రం పాజిటివ్ గా ఉన్నా సక్సెస్ కొట్టినట్టే అని చెప్పొచ్చు. కామెడీ మీద మంచి పట్టు ఉన్న డైరెక్టర్ గా త్రినాథరావు మాత్రం మజాకాతో మరో హిట్ కన్ఫర్మ్ అనేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM